www.prajanaava.in
Telugu Daily
# ప్రజానావ
ప్రతి అక్షరం జనం కోసం..
పేజీలు : 10 | వెల రూ.5.00

ప్రజానావ
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
తెలుగు రాష్ట్రాల్లో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రజానావ దినపత్రికలో అతి తక్కువ ధరకే ప్రకటనలివ్వండి!
వివరాలకు ఈ క్రింది ఫోన్ నెంబర్లను సంప్రదించగలరు.
: 99484 33277 / 7288825681

Published from: Karimnagar, Circulated to : Hyderabad, Karimnagar, Warangal, Khammam, Nalgonda, Mahabubnagar
హైదరాబాద్ | సంపుటి : 02 సంచిక : 110 | సోమవారం | 30 సెప్టెంబర్, 2024



# ఈ సుదీర్ఘ ప్రయాణాన్ని ఎన్నటికీ మర్చిపోను

- పదేండ్ల 'మన్‌కీ బాత్'లో ప్రధాని భావోద్వేగం
- కోట్లాది మంది సహచరులుగా మారారు
- శ్రోతలే నిజమైన రూపశిల్పులు : ప్రధాని మోదీ

**న్యూఢిల్లీ, సెప్టెంబర్29:** రేడియో కార్యక్రమం 'మన్ కీ బాత్'లో ప్రధాని నరేంద్ర మోదీ ఆదివారం ప్రసంగించారు. ఈ కార్యక్రమం 10 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రధాని మోదీ భావోద్వేగానికి లోనయ్యారు. ఆయన మాట్లాడుతూ 'ఈరోజు ఎపిసోడ్ నన్ను పాత జ్ఞాపకాలతో చుట్టుముడుతోంది. కారణం మన 'మన్ కీ బాత్' ప్రయాణం 10 ఏళ్లు పూర్తి చేసుకుంటోంది. 10 సంవత్సరాల క్రితం 'మన్ కీ బాత్' అక్టోబర్ 3 న విజయదశమి రోజున ప్రారంభమయ్యింది. 'మన్ కీ బాత్' సుదీర్ఘ ప్రయాణంలో ఎన్నో మైలురాళ్లు ఉన్నాయి. వాటిని నేను ఎప్పటికీ మర్చిపోలేను అని అన్నారు. కోట్లాది మంది శ్రోతలు ఈ ప్రయాణానికి సహచరులుగా మారారని చెప్పారు. వారి నుంచి నేను ఎంతో ఆదరణ పొందానని అన్నారు. దేశంలోని నలుమూలల నుంచి సమాచారాన్ని సేకరించగలిగానని, 'మన్ కీ బాత్' శ్రోతలే ఈ కార్యక్రమానికి నిజమైన రూపశిల్పులు అని ఉద్ఘాటించారు.

మిగతా 2 లో

# ధైర్యంగా ఉండిండి

## మీ ఇండ్లు ముట్టుకోకుండా మేం అండగా ఉంటాం.



- మీ బాధ చూస్తుంటే కన్నీళ్లు వస్తున్నాయి
- రేవంత్‌రెడ్డి గుండె ఎందుకు కరగడం లేదో?
- మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు
- హైదర్‌షాకోట్‌లో ఇండ్ల పరిశీలన




# మహిళల కోసం మరిన్ని దవాఖానలు



- మహిళల సంక్షేమం కోసం ఎన్నో కార్యక్రమాలు
- వారు బాగుంటేనే సమాజం బాగుంటుంది
- మహిళల సాధికారత కోసం కలిసికట్టుగా పని చేయాలి
- 'పింక్ పవర్ రన్-2024'లో సీఎం రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్, సెప్టెంబర్29:** మహిళల ఆరోగ్య సంరక్షణకు ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని, వారికి సాధికారతతో పాటు ఆరోగ్యకరమైన భవిష్యత్తును అందిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. మహిళల ఆరోగ్యమే కుటుంబాలకు బలమని, సమాజ శ్రేయస్సుకు అదే పునాది అన్నారు. మహిళల ఆరోగ్య సంరక్షణ, సంక్షేమం కోసం మరిన్ని ఆసుపత్రులు నిర్మిస్తామని, సంబంధిత వ్యవస్థలను బలోపేతం చేస్తామని తెలిపారు. ఆదివారం ఉదయం గచ్చిబౌలి స్టేడియంలో బ్రెస్ట్ క్యాన్సర్ పై అవగాహక కల్పించేందుకు

మిగతా 2 లో



# ఆ బిల్డింగ్ హైడ్రా కూల్చలేదు

- ఆ వార్తల్లో ఎలాంటి వాస్తవం లేదు
- హైడ్రా కమిషనర్ రంగనాథ్

.. 2లో

# బామ్మర్దికేమో అమృతం! పేదలకు విషమా!



- లీగల్ నోటీసులకు భయపడతానా?
- రేవంత్‌ను ఢిల్లీలోని బీజేపీ కూడా కాపాడడం కష్టం!
- ఆయన రాజీనామా చేయక తప్పదు!
- మాజీ మంత్రి కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు

.. 2లో



# ప్రభుత్వ భూములను కాపాడాలి

## అంగుళం కూడా కబ్జా కావొద్దు

- రైతులకు మేలు జరిగేలా కొత్తం చట్టం
- కలెక్టర్‌అనుమతితోనే తహసీల్దార్లపై కేసులు
- రెవెన్యూ ఉద్యోగులకు త్వరలో ట్రైనింగ్‌సెంటర్
- 33 జిల్లాల తహసీల్దార్లతో మంత్రి పొంగులేటి

.. వివరాలు 2లో




# ఇందిరమ్మ రాజ్యమంటే.. ఇండ్లు కూల్చుడా?

హైడ్రా పాపం కాంగ్రెస్‌కు తగులుతుంది

- మీ ఇండ్లపై బుల్డోజర్ దిగాలంటే... ముందు బీజేపీ కార్యకర్తలను తాకాలి
- మూసీ ప్రక్షాళన పేరుతో పేదల ఇండ్లపై హైడ్రా దాడులు చేస్తోంది
- కాంగ్రెస్, బీఆర్ఎస్ మోసాలపై కేంద్ర మంత్రి బండి సంజయ్ నిప్పులు

.. 2లో

# సర్కారు మెడలు వంచుదాం రండి

- రైతులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని
- మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్
- ఇందిరా పార్కు వద్ద 24 గంటల ధర్నా

.. 3లో

ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు బీజేపీ దీక్ష



కశ్మీర్ ఎన్నికల ప్రచారంలో

# ఖర్గేకు అస్వస్థత

- ప్రసంగిస్తుండగానే స్పృహ తప్పిన కాంగ్రెస్ జాతీయఅధ్యక్షుడు

.. 3లో



# మహిళల కోసం మరిన్ని దవాఖానలు



మొదటి పేజీ తరువాయి

ఏర్పాటు చేసిన పింక్ పవర్ రన్-2024 కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విజేతలకు బహుమతులను అందజేశారు. అనంతరం మాట్లాడుతూ.. మహిళల ఆరోగ్యం బాగుంటేనే కుటుంబం, సమాజం సంతోషంగా ఉంటుందని తమ ప్రభుత్వం నమ్ముతున్నదన్నారు. ఉమెన్ హెల్త్ కేర్ ను మెరుగుపరిచేందుకు మా ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. వైద్య రంగ అభివృద్ధికి పెద్దపీటవేస్తున్నామని, మహిళల కోసం మరిన్ని ఆసుపత్రులు నిర్మిస్తామని చెప్పారు. తెలంగాణ మహిళల సాధికారత కోసం మనమంతా కలిసి కట్టుగా పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. నిర్వాకులను అభినందిస్తున్నాను. అంతకు ముందు ఈ రన్ ను రాష్ట్ర వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహా ప్రారంభించారు. 3కే, 5కే, 10కే పరుగు కార్యక్రమాన్ని పెట్టారు. ఈ అవగాహన పరుగులో పాల్గొననున్న ఐటీ, ఇతర ప్రైవేట్ ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. రొమ్ము క్యాన్సర్‌పై అవగాహన కల్పించడంలో ఈ పరుగు చాలా ఉత్సహంగా సాగింది. గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్‌లో స్థానం సంపాదించేందుకు పెద్ద ఎత్తున నిర్వహించారు. కాగా ఈ అవగాహన పరుగు సుధారెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగింది. మారుతున్న జీవన శైలి కారణంగా చాలా మంది క్యాన్సర్ బారిన పడుతున్నారని, ప్రతి ఒక్కరు వ్యాయామం చేస్తూ మంచి ఆహారం తీసుకోవడం వల్ల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని మంత్రి దామోదర రాజనర్సింహా అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, శాట్ చైర్మన్ శివసేనా రెడ్డి, వివిధ శాఖల ఉన్నతాధికారులు, పలువురు వైద్యులు, సుధా రెడ్డి ఫౌండేషన్ నిర్వాహకులు పాల్గొన్నారు.

# పదేండ్ల 'మన్ కీ బాత్'లో ప్రధాని భావోద్వేగం

మొదటి పేజీ తరువాయి

సాధారణంగా స్పైసీ లేదా నెగటివ్ టాక్ ఉంటే తప్ప ఏదీ పెద్దగా దృష్టిని ఆకర్షించదనే అభిప్రాయం అందరిలోనూ ఉంటుందని, సానుకూల సమాచారం కోసం దేశ ప్రజలు ఎంతగా ఎదురు చూస్తున్నారనేది 'మన్ కీ బాత్' రుజువు చేసిందన్నారు. జనం స్ఫూర్తిదాయకమైన ఉదాహరణలు, ప్రోత్సాహకరమైన కథనాలను ఇష్టపడతారని, ఉదాహరణకు 'చకోర' అనే పక్షి ఉందని, అది వర్షపు చినుకులను మాత్రమే తాగుతుందని, 'మన్ కీ బాత్'లో శ్రోతలు చకోర పక్షిలా దేశం సాధించిన విజయాలను ఎంతో గర్వంగా విన్నారన్నారు. 'మన్ కీ బాత్'లో వచ్చిన ఉత్తరాలు చదివినప్పుడు నా హృదయం విజయగర్వంతో నిండిపోతుందని, దేశంలో ఎంతోమంది ప్రతిభావంతులు ఉన్నారని, దేశానికి, సమాజానికి సేవ చేయాలనే తపన వారిలో ఉందని గ్రహించానని చెప్పారు. 'మన్ కీ బాత్' ప్రక్రియ నాకు గుడికి వెళ్లి దేవుడిని చూసినంత ఆనందం కలిగించింది' అని మోదీ పేర్కొన్నారు.

# ప్రభుత్వ భూములను కాపాడాలి

**హైదరాబాద్, సెప్టెంబర్29:** రాష్ట్రంలో గత ప్రభుత్వం రెవెన్యూ వ్యవస్థను దుర్వినియోగపరిచిన విధానాన్ని, తప్పులను సరిచేసి రెవెన్యూ వ్యవస్థను ప్రక్షాళన చేస్తున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సామాన్యులు, రైతులకు మేలు జరిగేలా కొత్త రెవెన్యూ చట్టాన్ని తీసుకురాబోతున్నామని, ఇప్పటికే ఇందుకు సంబంధించిన కసరత్తు తుది దశకు చేరుకుందని చెప్పారు. శామీర్‌పేటలోని నల్సార్ లా యూనివర్సిటీలో ఆదివారం 33 జిల్లాల తహసీల్దార్లతో ముఖాముఖి సమావేశాన్ని మంత్రి నిర్వహించారు. ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడారు. ప్రభుత్వ ఆస్తులు, స్థలాలు కాపాడే విషయంలో పేదలకు సాయం అందించడంలో రెవెన్యూ యంత్రాంగం పనితీరు మరింత మెరుగుపడాలని సూచించారు. ప్రభుత్వ భూమి ఒక్క అంగుళం కూడా ఆక్రమణలకు గురి కాకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. అందుకు సంబంధించిన కార్యాచరణను రూపొందించాలని ఆదేశించారు. రెవెన్యూ కార్యాలయాలకు వచ్చే ప్రజలకు సిబ్బంది పూర్తిగా సహకరించాలని సూచించారు. ప్రభుత్వానికి ప్రజలకు రెవెన్యూ శాఖ వారధిగా ఉంటుందని మంత్రి పొంగులేటి తెలిపారు. ప్రభుత్వ భూముల పరిరక్షణతో పాటు, సంక్షేమ పథకాలకు అర్హుల ఎంపిక, వారికి స్కీంలను అందించడంలోనూ రెవెన్యూ యంత్రాంగం పాత్ర కీలకమై నదని అభిప్రాయపడ్డారు. ఈ ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకున్నా పేద సామాన్య ప్రజలను దృష్టిలో పెట్టుకుని తీసుకుంటుందని చెప్పారు. దానికి అనుగుణంగానే క్షేత్రస్థాయిలో తహసీల్దార్లు పని చేయాలని సూచించారు. కలెక్టర్ నుంచి అనుమతి తీసుకున్న తర్వాతే తహసీల్దార్ల మీద కేసులు నమోదు చేసేలా రాష్ట్ర డీజీపీతో చర్చించి, త్వరలో ఉత్తర్వులు జారీ చేస్తామని ఉద్యోగులకు హామీ ఇచ్చారు. అలాగే రెవెన్యూ సిబ్బంది కోసం హైదరాబాద్ లో ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. గత ప్రభుత్వం హడావుడిగా మండలాల సంఖ్యను పెంచిందని, దానికి తగినట్టుగా కార్యాలయాలను ఏర్పాటు చేయలేదని మంత్రి విమర్శించారు. తహసీల్దార్ల కార్యాలయాల్లో మౌలిక వసతులను కల్పించడంతో పాటు రెగ్యులర్ స్టాఫ్, పదోన్నతులు, కోర్టు ఖర్చులు, అద్దె భవనాలు, అద్దె వాహన బకాయిలతో పాటు అన్ని సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. గతంలో మాదిరిగా పని చేయొద్దని హెచ్చరించారు. అలాగే నాన్ వెజ్ తింటున్నాం కదా... అని బొక్కలు మెడలో వేసుకొని తిరిగే పరిస్థితి రావద్దన్నారు. ఈ అంశం అందరికీ అర్థమైందనుకుంటున్నా.. అంటూ రెండుసార్లు గుర్తుచేశారు. గతంలో అన్యాక్రాంతమైన ప్రభుత్వ భూములను వెనక్కి తీసుకోవాల్సిందేనని స్పష్టంచేశారు.

# ధైర్యంగా ఉండండి



**హైదరాబాద్, సెప్టెంబర్29:** 'ధైర్యంగా ఉండండి.. ఆత్మ విశ్వాసం కోల్పోవద్దు' అని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు భరోసా ఇచ్చారు. ఆదివారం బీఆర్‌ఎస్‌నేతలతో కలిసి హైదర్‌షాకోట్‌లో ఇండ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడారు. రేవంత్ ప్రభుత్వం.. మీ ఇండ్లు ముట్టుకోకుండా మేం అండగా ఉంటామని చెప్పారు. బుల్‌డోజర్లు వచ్చినా.. జేసీబీలు వచ్చినా.. ముందు మమ్మల్ని దాటి రావాలని పేర్కొన్నారు. హైడ్రా పుణ్యామా అని ఇప్పటికే ముగ్గురు ప్రాణాలు కోల్పోయారని, మీరు అధైర్య పడొద్దని, ప్రాణాలు తీసుకొవద్దని, మీ ఇండ్లకు ఏం కాకుండా మేము అడ్డుపడతామని ధైర్యం చెప్పారు. 1994లో కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడే బాధితులందరికీ అనుమతులిచ్చిందని గుర్తు చేశారు. రేవంత్‌రెడ్డి.. మీ తప్పిదాలకు పేదలకు ఎందుకు బలికావాలి? ఇందిరమ్మ పాలన అంటే... పేదలకు కూడు, గుడ్డ, నీడ ఇచ్చేది!.. కానీ, మీ ఇందిరమ్మ పాలన పేదల బతుకులు కూల్చే ప్రయత్నం చేస్తున్నావ్ అని మండిపడ్డారు. తెలంగాణలో బుల్డోజర్ రాజ్యం నడుస్తోందని, కాంగ్రెస్ ప్రభుత్వం హస్తం గుర్తు తీసేసి, బుల్డోజర్ గుర్తు పెట్టుకోండని ఎద్దేవా చేశారు. 'మీ బాధ చూస్తుంటే.. నా కళ్లలో నీళ్లు వస్తున్నాయ్.. మీ బాధలు వింటుంటే.. మీ కన్నీళ్లు చూస్తుంటే.. రాతి గుండె కూడా కరిగిపోతుంది.. కానీ, రేవంత్ గుండె ఎందుకు కరుగతలేదో నాకు అర్థం కావాట్లేదు'.. అని అన్నారు. రేవంత్ రెడ్డి.. కొడంగల్‌లోని సర్వే నెంబర్ 30లో నువ్వు కట్టుకున్న ఇళ్లు రెడ్డికుంటలో కట్టినవ్.. ముందు దాన్ని కూలగొట్టు.. నీ తమ్ముడి ఇళ్లు కూడా ఎఫ్‌టీఎల్‌లో ఉన్నది.. నీ తమ్ముడికో రూల్.. నీకో రూలా..? దేశాన్ని కాపాడటం కోసం బార్డర్‌లో పోరాటం చేసిన సైనికులు.. ఇప్పుడు ఇండ్లు కాపాడుకునేందుకు పోరాటం చేయాల్సి వస్తుంది.. రేవంత్‌రెడ్డి.. నీ ప్రభుత్వ జీవిత కాలం ఐదేండ్లు మాత్రమే.. కానీ నువ్వు కూలగొట్టే పేదల ఇండ్లు జీవిత కాలం కల.. ముందు నువ్వు ఇచ్చిన హామీలు నెరవేర్చు.. వృద్ధులకు పింఛన్, రైతులకు రైతుబంధు, మహిళలకు 2500 ఇవ్వు, ఉద్యోగులకు డీఏ ఇవ్వు, దానికి లేని డబ్బులు మూసీ సుందరీకరణకు లక్షా యభై వేల కోట్లు ఎక్కడికెళ్లి వచ్చినయ్..? రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని అసెంబ్లీలో ఎండగడతం.. అవసరమైతే ఏరియాకు ఒక ఎమ్మెల్యే ఉండి మీ ఇండ్లు కాపాడుతాం.. మూసీని ఆక్రమించి ఆరు పెద్దపెద్ద బిల్డింగ్‌లు కడుతుంటే, ఎందుకు కూలగొట్టట్లే బలిసినోళ్ల దగ్గరుండి కట్టిస్తున్నావ్.. పేదల ఇండ్లకు మాత్రం నోటీసులిస్తావా? అని ప్రశ్నించారు. పేదలకు బీఆర్‌ఎస్ పార్టీ, అధినేత కేసీఆర్ అండగా ఉంటారని, మీరంతా ధైర్యంగా ఉండండని భరోసా ఇచ్చారు. 1908లో వరదలొచ్చిన నిజాం రాజు ఇండ్లు కూలగొట్టలే.. కానీ రేవంత్ నిజాం కంటే దారుణంగా వ్యవహరిస్తున్నాడు.. బలిసినోళ్లకు ఒక న్యాయం.. పేదోడికి ఒక న్యాయమా..? మీకు ఇబ్బంది వస్తే.. తెలంగాణ భవన్‌కు రండి.. 24 గంటలు తలుపులు తెరిచే ఉంటాయ్.. అర్ధరాత్రి వచ్చినా.. మీకు ఆశ్రయమిస్తాం.. అత్యవసరమైతే ఫోన్ చేయండి.. పదిహేను నిమిషాల్లో మీ ముందుంటాం.. రేవంత్‌రెడ్డి బయటకొచ్చి బాధితులకు భరోసా ఇవ్వు.. మౌనం వీడి.. మూసీ సుందరీకరణ మానుకో.. స్కూళ్లలో, హాస్టల్స్‌లో టాయిలెట్స్ లేక ఆడపిల్లలు ఇబ్బందులు పడుతుండ్రు.. నీ దగ్గర పైసలు ఎక్కువుంటే ముందు వాటిని నిర్మించండి.. గాంధీ ఆస్పత్రిలో గోలీలు లేవు.. మందులు లేవు.. ముందు అవి కొని, పేదలకు మెరుగైన వైద్యం అందించూ రేవంత్.. మూసీ పరీవాహక ప్రాంతాల ప్రజల ఉసురు పోసుకోకు.. అని సూచించారు. మొద్దు నిద్ర పోతున్న రేవంత్ ను తట్టి లేపేందుకే మేమంతా మీ ముందుకొచ్చినం.. ఆపదొస్తే ఫోన్ చేయండి.. అర్ధగంటలో మీ ముందుంటా.. అని హరీశ్‌రావు భరోసా కల్పించారు.





# బామ్మర్దికేమో అమృతం! పేదలకు విషమా!

**హైదరాబాద్, సెప్టెంబర్29:** అమృత్ పథకం టెండర్ల అంశంపై బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోసారి సీఎం రేవంత్ రెడ్డిపై విమర్శలు గుప్పించారు. రేవంత్ రెడ్డిన ఢిల్లీలో ఉన్న బీజేపీ కూడా కాపాడటం కష్టమేనని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజీనామా చేయక తప్పదని కేటీఆర్ వ్యాఖ్యానించారు. అమృత్ పథకం విషయంతో తాను చేసిన వ్యాఖ్యలకు సృజన్ రెడ్డి లీగల్ నోటీసులు పంపడంపై కేటీఆర్ ఎక్స్ వేదికగా తీవ్రంగా స్పందించారు. ఈ మేరకు కేటీఆర్ ట్వీట్ చేశారు. 'బామ్మర్దితో లీగల్ నోటీసు పంపితే.. నీ ఇల్లీగల్ దందాల గురించి మాట్లాడడం బంద్ చేస్తా అనుకుంటున్నావా'? అని కేటీఆర్ అడిగారు. బామ్మర్దికి అమృతం పంచి.. పేదలకు విషం ఇస్తుంటే చూస్తూ ఊరుకోమని తేల్చి చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి ఆయన డిపార్ట్‌మెంట్‌లోనే ఆయన బామ్మర్ది శోద కంపెనీకి రూ. 1,137 కోట్ల టెండర్ కట్టబెట్టింది ముమ్మాటికీ నిజం. అవినీతి నిరోధక చట్టంలోని సెక్షన్స్ 7, 11, 13ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉల్లంఘించిన మాట నిజం. శోద అనే కంపెనీ గత రెండేండ్లుగా రెండు కోట్ల రూపాయాలు మాత్రమే లాభం ఆర్జించిన ఒక చిన్న కంపెనీ అని కేటీఆర్ గుర్తు చేశారు. ఢిల్లీలో ఉన్న నీ బీజేపీ దోస్తులు కూడా నిన్ను కాపాడడం కష్టమే.. ఈ దేశంలో న్యాయవ్యవస్థ బలంగా, నిజాయితీగా ఉన్నది. ఆదర్శ్ కుంభకోణంలో అశోక్ చవాన్ లాగా, నువ్వు దొరికావు.. రాజీనామా తప్పదు అని కేటీఆర్ పేర్కొన్నారు. కాగా, అమృత్ పథకం టెండర్ల విషయంలో తనపై తప్పుడు ఆరోపణలు చేశారంటూ సృజన్ రెడ్డి బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్‌కు నాలుగు రోజుల క్రితం లీగల్ నోటీసులు పంపారు. తన పరువుకు భంగం కలిగించేలా వ్యాఖ్యలు చేసినందుకు కేటీఆర్, బీఆర్‌ఎస్ పార్టీకి లీగల్ నోటీసులు ఇచ్చారు. తనపై చేసిన తప్పుడు వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# ఇందిరమ్మ రాజ్యమంటే.. ఇండ్లు కూల్చుడా?



**హైదరాబాద్ :** హైడ్రా దాడుల విషయంలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మరోసారి ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. హైడ్రా దాడులపై ప్రభుత్వం పున: సమీక్షించుకోకుంటే బీజేపీ తెగించి కొట్లాడేందుకు సిద్దంగా ఉందని హెచ్చరించారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ "ప్రజాలరా.... మీకు అండగా బీజేపీ ఉంది. మీ ఆస్తులను రక్షించే బాధ్యత తీసుకుంటాం. మీ ఆయుధం మేమవుతాం. పేదలకు ఆయుధంగా బీజేపీ మారబోతోంది. మీ ఇండ్లపై హైడ్రా బుల్డోజర్లు దిగాలంటే... ముందు బీజేపీ కార్యకర్తలపైన, మాపైన బుల్డోజర్లపై దిగిన తరువాతే మీ ఇండ్లను తాకాలి. అందుకు పూర్తిగా సన్నద్ధమై ఉన్నం. ప్రభుత్వం కూడా పేదల ఇండ్ల కూల్చే ముందు దానికి సిద్ధం కండి. ఈ విషయంలో ఎందాకైనా తెగించి కొట్లాడేందుకు రడీగా ఉన్నం"అని స్పష్టం చేశారు. ఆదివారం హైదరాబాద్ బర్కత్ పురాలోని బీజేపీ సిటీ సెంట్రల్ జిల్లా కార్యాలయంలో పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ గంగిడి మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సేవా పక్వాడ ఫోటో ఎగ్జిబిషన్ ను రాజ్యసభ సభ్యులు డాక్టర్ కే లక్ష్మణ్, ఉపాధ్యక్షులు చింతల రామచంద్రారెడ్డి, జిల్లా అధ్యక్షులు గౌతమ్ రావు తదితరులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారితో కలిసి మీడియాతో మాట్లాడుతూ హైడ్రా దాడులు, కాంగ్రెస్ 6 గ్యారంటీల అమలు, బీఆర్‌ఎస్, కాంగ్రెస్ చేసిన మోసాలపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఫొటో ఎగ్జిబిషన్ ను ప్రతి ఒక్కరూ వీక్షించాలని, మహాత్మాగాంధీ జయంతిని పురస్కరించుకుని అక్టోబర్ 2న విస్తృతంగా సేవా కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. తెలంగాణలోని ఏ మారుమూల గ్రామానికి వెళ్లినా, ఏ వ్యక్తిని కదిలించినా హైడ్రా దాడులపైనే చర్చ జరుగుతోందని, హైడ్రా దాడులను చూసి బాధపడనోడు పాపాత్ముడని, మరి ప్రభుత్వం ఎందుకు పున: సమీక్షించుకోవడం లేదో అర్థం కావడం లేదన్నారు. పైగా ప్రజలను భయభ్రాంతులకు గురిచేసేలా ప్రచారం చేయిస్తున్నారన్నారు. సర్కార్ తీరు డామిట్ కథ అడ్డం తిరిగినట్లుగా ఉందన్నారు. 'పెద్దలు ఆక్రమించిన భవనాలను కూలగొడతారని మేం మొదట భావించాం. కానీ పేదల ఇండ్లు కూలుస్తున్నారు. పేద ప్రజలకు చుక్కలు చూపిస్తున్నారు. కొత్త ఇల్లు కట్టుకుని గృహ ప్రవేశం చేస్తే.. ఆ ఇంటి తోరణాలు వాడకముందే వచ్చి కూల్చేస్తున్నారు. అన్ని అనుమతులు తీసుకుని, బ్యాంకు రుణాలు తీసుకుని ఇండ్లు కట్టుకుంటే.. వాటిని కూల్చడం ఎంత వరకు న్యాయం? వాళ్లంతా చిన్న చిన్న ఉద్యోగాలు చేసుకుని బతుకుతున్న కుటుంబాలు. ఆ ఇండ్లపై దాడులు చేస్తే వాళ్లకు దిక్కెవరు? వాళ్లు ఎట్లా బతకాలి? కాంగ్రెస్ తీరువల్ల హైదరాబాద్ లో రియల్ ఎస్టేట్ వ్యాపారం దెబ్బతిన్నది. తెలంగాణలో ఆర్థిక పరిస్థితి పూర్తిగా దెబ్బతిన్నది. దీనిపై ఆలోచించకుండా ప్రభుత్వం మొండి వైఖరి ఆవలంబించడం సరికాదు. బీజేపీ పూర్తిగా ఈ విధానాన్ని వ్యతిరేకిస్తోంది. ప్రభుత్వ దాడులకు వ్యతిరేకంగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రణాళిక రూపొందిస్తున్నాం. పేదలకు ఆయుధంగా బీజేపీ మారబోతోంది. ప్రభుత్వం దిగొచ్చేదాకా పోరాడుతుంది' అని స్పష్టం చేశారు.

## అండగా ఉంటాం.. ఆయుధమవుతాం..

'పేద ప్రజాలరా.. మీకు అండగా బీజేపీ ఉంది. పేదలకు ఆయుధంగా బీజేపీ మారబోతోంది. మీ ఇండ్లపై బుల్డోజర్లు దిగాలంటే.. ముందు బీజేపీ కార్యకర్తలపై, మాపై బుల్డోజర్లపై దిగిన తరువాత మీ ఇండ్లను తాకాలి.. అందుకు పూర్తిగా సన్నద్ధమై ఉన్నం. ప్రభుత్వం కూడా పేదల ఇండ్ల కూల్చే ముందు దానికి సిద్ధం కండి'.. అని బండి సంజయ్ పేర్కొన్నారు. పేదల ఇండ్లు కూల్చుడమే ఇందిరమ్మ రాజ్యమా? పేదల ఉసురు తీసుకోవడమే ఇందిరమ్మ రాజ్యమా? 6 గ్యారంటీలను అమలు చేయకుండా మోసం చేయడమే ఇందిరమ్మ రాజ్యమా?..పేదలు కన్నీళ్లు పెడుతుంటే మీకు కన్పించడం లేదా? బీఆర్‌ఎస్ కు, మీకు తేడా ఏముంది? గతంలో బీఆర్‌ఎస్ కూడా ఇట్లనే చేసిందన్నారు. మీరు అదే పంథా కొనసాగుతున్నారని మండిపడ్డారు. పేదల స్థలాల్లోనే కలెక్టరేట్లు, ఫైర్ స్టేషన్ల నిర్మాణం పేరుతో పేదల స్థలాలను బీఆర్‌ఎస్ ప్రభుత్వం స్వాధీనం చేసుకుంది. ఇప్పుడు మూసీ సుందరీకరణ పేరుతో పేదల ఇండ్లను కూల్చేస్తోంది. అందుకే పేదలకు అండగా ఉండటానికి, ప్రజల ఆస్తులు కాపాడటానికి బీజేపీ తెగించి కొట్లాడేందుకు సిద్ధమైంది. కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో త్వరలోనే ప్రణాళిక రూపొందించి అమలు చేయబోతున్నాం అని అన్నారు.

# ఆ బిల్డింగ్ హైడ్రా కూల్చలేదు

**- ఆ వార్తల్లో ఎలాంటి వాస్తవం లేదు - హైడ్రా కమిషనర్ రంగనాథ్**

**సంగారెడ్డి, సెప్టెంబర్29:** హైడ్రా కూల్చివేతల్లో హోంగార్డ్ ప్రాణాలు కోల్పోయారని వస్తున్న వార్తల్లో ఎలాంటి వాస్తవం లేదని హైడ్రా కమిషనర్ రంగనాథ్ అన్నారు. మల్కాపూర్ చెరువులో కూల్చివేస్తున్న సమయంలో శిథిలాలు వచ్చి దూరంగా ఉండి వీడియో తీసున్న హోంగార్డ్ తలకు తగిలింది. దీంతో విధి నిర్వహణలో ఉన్న హోంగార్డ్ కు రక్తస్రావమై తీవ్ర గాయాల పాలైయ్యాడు. ఆ కూల్చివేత హైడ్రా ఆధ్వర్యంలోనే జరిగిందని.. దానికి కారణం హైడ్రానే అని సోషల్ మీడియాలో వస్తున్న తప్పుడు వార్తలను ఆదివారం హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఖండించారు. మల్కాపూర్ చెరువు కూల్చివేతల్లో గాయపడిన హోంగార్డ్ ఆరోగ్యం కుదుటపడుతోందని ఆయన మీడియాకు తెలిపారు. ఆ కూల్చివేతలకు హైడ్రా చేయలేదని.. ఔటర్ రింగ్ రోడ్డు పరిధిలో మాత్రమే హైడ్రా కూల్చివేతలు చేపడుతుందని గుర్తించాలని అన్నారు. రహదారుల విస్తరణ కోసం కూల్చివేతలు జరిగినా, రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడ కూల్చివేతలు జరిగినా హైడ్రా చేసినట్టు ప్రచారం చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండిచారు. కొంతమంది హైడ్రాను అప్రతిష్టపాలు చేసేందుకు చేస్తున్న ప్రయత్నాల్లో ఎవరూ పావులు కావద్దని హైడ్రా కమిషనర్ సూచించారు. వాస్తవాలు తెలుసుకోకుండా.. హైడ్రాపై అసత్య వార్తలు ప్రచారం చేస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని రంగనాథ్ హెచ్చరించారు.



# జైలులో చిత్రహింసలు

- కేంద్ర ప్రభుత్వంపై కేజ్రీవాల్ సంచలన వ్యాఖ్యలు

**ఢిల్లీ, సెప్టెంబర్29:** కేంద్ర ప్రభుత్వంపై ఢిల్లీ మాజీ సీఎం కేజ్రీవాల్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆదివారం హర్యానాలో జరిగిన బహిరంగ సభలో ఆయన పాల్గొన్నారు. 'జైలులో నన్ను మానసికంగా, శారీరకంగా చిత్రహింసలు పెట్టేందుకు ప్రయత్నించారు. 'నేను షుగర్ పేషేంట్‌ను. నాకు రోజుకు నాలుగు ఇన్సులిన్ ఇంజెలిక్షన్లు అవసరం. జైలులో నాకు ఇన్సులిన్ ఇంజెక్షన్లు అందకుండా చేశారు. వారికి తెలియని విషయం ఏంటంటే. వాళ్లు నన్ను ఏమీ చేయలేరు. ఎందుకంటే నేను హర్యానా బిడ్డను' అని పేర్కొన్నారు.

# సర్కారు మెడలు వంచుదాం రండి

- రైతులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని
- మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్
- ఇందిరా పార్కు వద్ద 24 గంటల ధర్నా

## ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు బీజేపీ దీక్ష

**హైదరాబాద్, సెప్టెంబర్ 29:** ఎన్నికల సమయంలో రైతులకు కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేర్చేలా... ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలనే లక్ష్యంతో నేడు (సోమవారం) రైతు దీక్ష నిర్వహిస్తున్నామని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ చెప్పారు. ఉదయం 11 గంటల నుంచి మంగళవారం ఉదయం 11 గంటల వరకు ఇంది రాపార్క్ దగ్గర ధర్నా నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ ధర్నాలో రైతులతో పాటు ఎంపీలు, ఎమ్మెల్యేలు, బీజేపీ నాయ కులందరూ పెద్ద ఎత్తున పాల్గొంటారని వెల్లడించారు. ఆదివారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. ఎన్నికలకు ముందు రైతులకు రుణమాఫీ చేస్తామని దేవుళ్లపై ఒట్లు పెట్టిన రేవంత్‌రెడ్డి, ఇప్పుడు అమలు చేయమంటే.. పిల్లి గంతులు వేస్తున్నాడని విమర్శించారు. సీఎం కార్యాలయం రూ.17 వేల కోట్ల రుణమాఫీ చేశామని ఒక ప్రకటన చేసింది తప్ప ఇప్పటి వరకు ఎంత రుణమాఫీ అయిందనేది అధికారుల దగ్గర కూడా లెక్కలేదన్నారు. రైతులకు భరోసా కల్పించేందుకే బీజేపీ ఆధ్వర్యంలో దీక్ష చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్ బాబు తదితరులు పాల్గొన్నారు.

### లక్షా 50 వేల కోట్లతో రేవంత్ పెద్ద స్కెచ్

తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై మల్కాజిగిరి బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ సంచలన ఆరోపణలు చేశారు. రూ.లక్షా 50 వేల కోట్లతో మూసీ ప్రక్షాళన చేస్తామని.. పెద్ద స్కెచ్ వేసుకుని రంగంలోకి దిగారని ఆరోపించారు. మిషన్ భగీరథ, కాళేశ్వరం లాంటివి అయిపోయాక ఇక డబ్బులు ఎక్కడ ఉన్నాయని ఆలోచన చేసి.. మూసీ ప్రక్షాళనను తెరమీదకు తీసుకొచ్చారన్నారు. హైదరాబాద్‌లో చెరువులు మురికి నిలయాలుగా ఉన్నాయని.. వాటి పక్కకు ఉండటం ఒక శాపమైనా.. దిక్కులేక ఉంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే పదవి చక్కగా చేయలేదు.. ఎంపీగా గెలిపిస్తే మల్కాజిగిరిని పట్టించుకోలేదని మండిపడ్డారు. ఒక మంత్రిగా చేసిన అనుభవం కూడా లేదని.. చెరువులంటే అవగాహన లేదని అన్నారు. ఫార్మాసిటీ కోసం 13 వేల ఎకరాల భూములు సేకరించారు. రింగ్ రోడ్డు కోసం ప్రాజెక్టుల కోసం భూమిని సేకరిస్తున్నారు. అలాగే చెరువులను కాపాడేందుకు కూడా పట్టా భూములను సేకరించి, వారికి ప్రత్యామ్నాయం చూపించాలని ఈటల రాజేందర్ డిమాండ్ చేశారు. అవేమీ లేకుండా కట్టుకున్న ఇళ్లను కూలగొడతా అంటే న్యాయం అవుతుందా? అని ఈటల ప్రశ్నించారు. బిల్డర్లకు వకాల్తా పుచ్చుకుని మాట్లాడుతున్న అని కొంతమంది అంటున్నారని మండిపడ్డారు. తన 25 ఏళ్ల రాజకీయ జీవితం కొట్లాటనే అని.. అది కూడా పేదల కోసమేనని ఈటల వ్యాఖ్యానించారు. చంద్రబాబు నాయుడు, రాజశేఖర్ రెడ్డి, రోశయ్య, కిరణ్ కుమార్ రెడ్డి.. చివరకు కేసీఆర్‌తో కూడా కొట్లాడనని తెలిపారు. పేదల కోసం ముఖ్యమంత్రులతో కొట్లాడిన కమిట్‌మెంట్ తనదని చెప్పారు. రేవంత్ రెడ్డిని గెలిపించింది ప్రజలకు బాగు చేస్తారని కానీ.. ఏడిపిస్తారని కాదన్నారు. ప్రజల కన్నీళ్లు చూసి నవ్వుతున్న రేవంత్ రెడ్డి ఒక సైకో.. శాడిస్ట్ మెంటాలిటీ అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. తాను తిరగని చెరువు లేదు.. పలకరించని బాధితుడు లేడన్నారు. ఇంకా పిచ్చి పని ఈ ముఖ్యమంత్రి చేస్తాడని అనుకోవడం లేదన్నారు. జ్ఞానోదయమై సమీక్ష చేసి దీనికో పరిష్కారం చెప్పే ప్రయత్నం చేయాలే తప్ప మీ తాతా జాగీర్ లాగా వేధిస్తే చూస్తూ ఊరుకోబోమని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఈటల హెచ్చరించారు.


# కశ్మీర్ ఎన్నికల ప్రచారంలో ఖర్గేకు అస్వస్థత

- ప్రసంగిస్తుండగానే స్పృహ తప్పిన కాంగ్రెస్ జాతీయఅధ్యక్షుడు
- పరామర్శించి ప్రధాని మోదీ

**ఢిల్లీ, సెప్టెంబర్29:** కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే అస్వస్థతకు గురయ్యారు. ఆదివారం జమ్ముకశ్మీర్ ఎన్నికల ప్రచారంలో భాగంగా కథువా జిల్లాలో నిర్వహించిన బహిరంగ సభలో మాట్లాడుతూ స్పృహ కోల్పోయారు. కళ్లు తిరిగి కిందకు పడబోతే.. పార్టీ నేతలు అప్రమత్తమై పట్టుకున్నారు. కుర్చీలో కూర్చోబెట్టారు. మంచినీళ్లు తాగించారు. అయితే కొద్దిసేపటి తర్వాత వైద్యులు వచ్చి మల్లిఖార్జున ఖర్గేను పరీక్షించారు. వైద్య పరీక్షల్లో బీపీ కాస్త కంట్రోల్ తప్పడంతోనే ఆయన కిందపడబోయినట్లు తెలిసింది. అయితే అస్వస్థతకు గురైనప్పటికీ ఖర్గే తన ప్రసంగాన్ని ఆపలేదు. కాంగ్రెస్ నాయకుల మద్దతుతో మల్లిఖార్జున ఖర్గే తన ప్రసంగాన్ని కొనసాగించారు. కాంగ్రెస్ నేతలు సపోర్ట్‌గా సాయం అందించడంతో లేచి నిలబడిన ఖర్గే తన ప్రసంగాన్ని కొనసాగించారు. తన అస్వస్థత విషయాన్ని ప్రస్తావిస్తూనే కేంద్రం మీద, ప్రధానమంత్రి నరేంద్ర మోదీపైనా విమర్శలు గుప్పించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీని అధికారం నుంచి కిందకు దించే వరకూ తాను చనిపోనంటూ కీలక వ్యాఖ్యలు చేశారు. జమ్ముకశ్మీర్‌కు రాష్ట్ర హోదా పునరుద్ధరించే వరకూ మనం పోరాడాలని పిలుపునిచ్చారు. ప్రస్తుతం తనకు 83 ఏళ్ల వయసు అని.. ఇప్పుడప్పుడే తాను చనిపోనంటూ వ్యాఖ్యానించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీని గద్దె దింపేవరకూ తాను బతికే ఉంటానని అన్నారు. జమ్మూ కాశ్మీర్‌లో మైనింగ్, లిక్కర్ కాంట్రాక్టులు వంటి కీలక రంగాలలో బయటి వ్యక్తులు ఆధిపత్యం చెలాయించడానికి బిజెపి కారణమని ఖర్గే ఆరోపించారు. జమ్మూ కాశ్మీర్‌లో యువత భవిష్యత్తు కోసం మోదీజీ మొసలి కన్నీరు కారుస్తున్నారని విమర్శించారు. వాస్తవమేమిటంటే గత 10 ఏళ్లలో యావత్ దేశం యువత అంధకారంలోకి నెట్టబడిందని, దీనికి మోదీజీయే బాధ్యత వహించాలని ఖర్గే ఆరోపించారు. అయితే ఇంకా చాలా మాట్లాడాలని ఉందని.. కానీ కళ్లు తిరుగుతూ ఉండటంతోనే మాట్లాడలేకపోతున్నానని కార్యకర్తలకు మల్లిఖార్జున ఖర్గే క్షమాపణలు చెప్పారు. ప్రస్తుతం ఖర్గే ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉన్నట్లు కాంగ్రెస్ వర్గాలు తెలిపాయి. బీపీ తగ్గిపోవటంతోనే అలా జరిగినట్లు తెలిపాయి. వైద్యులు విశ్రాంతి తీసుకోవాలని సూచించినట్లు వెల్లడించాయి. మరోవైపు అక్టోబర్ ఒకటో తేదీన జమ్ముకశ్మీర్‌లో ఆఖరి విడత ఎన్నికలు జరగనున్నాయి.

### ఖర్గేకు ప్రధాని మోదీ పరామర్శ..


జమ్మూ కాశ్మీర్ ఎన్నికల ప్రచార ర్యాలీలో మల్లిఖార్జున్ ఖర్గే అస్వస్థతకు గురయ్యారనే విషయం తెలుసుకున్న ప్రధాని మోదీ స్వయంగా ఫోన్ చేసి ఆరోగ్యం గురించి తెలుసుకున్నారు. ఖర్గే యోగక్షేమాల గురించి అడిగారు.



# మానవ మృగాలు

## చిన్నారులను కాటేస్తున్న కామాంధులు

## మహిళలకు రక్షణ ఉందా..!



మహిళలు, చిన్నారులు అనే తేడా లేకుండా జనం మధ్యనే ఉంటూ మానవ మృగాలుగా మారి అభం శుభం తెలియని చిన్నారులు మైనర్ బాలికల పట్ల లైంగిక దాడికి దిగుతున్నారు. కామంతో కళ్ళు మూసుకొని క్షణికానందం కోసం అత్యాచారాలకు పాల్పడుతున్నారు. గత నెలలో ఆసిఫాబాద్ జిల్లాలోని జైనుర్ మండలంలో జరిగిన సంఘటన మరవకముందే తాజాగా ఇదే జిల్లా ఆసిఫాబాద్ మండలంలోని బూరుగుడ గ్రామంలో ఈనెల 27న సాయంత్రం ఓ మైనర్ బాలిక పట్ల బొమ్మెన సాగర్ అనే వ్యక్తి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థిని ఇంటికి వెళ్తున్న క్రమంలో మైనర్ బాలికను అడ్డగించి బలవంతంగా తన ఇంట్లోకి తీసుకెళ్లి అత్యాచారం చేశాడు. ఏడ్చుకుంటూ ఇంటికి వెళ్లిన సదరు బాలిక తల్లిదండ్రులకు జరిగిన విషయం చెప్పడంతో ఈ ఘటన వెలుగులోకి రాగా కలకలం రేపింది. ప్రశాంతంగా ఉన్న గ్రామంలో ఒక్కసారిగా అలజడి రేగింది. మైనర్ బాలికపై జరిగిన అగత్యానికి తోటి విద్యార్థినులు, గ్రామస్తులు ఆగ్రహంతో నిందితునికి ఉరిశిక్ష వేయాలని డిమాండ్ చేస్తూ రోడెక్కారు. మహిళలపై అఘాయిత్యాలు రోజురోజుకు జరుగుతున్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోకపోవడంతోనే ఇలాంటి ఘటనలు చోటు చేసుకుంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలో ఏదో ఒకచోట మహిళలపై చిన్నారులపై లైంగిక దాడులు జరుగుతూనే ఉన్నాయని జిల్లాలో మహిళలకు రక్షణ లేకుండా పోతుందని మండిపడ్డారు. పాఠశాలలకు చిన్నారులను పంపించేందుకు తల్లిదండ్రులు భయభ్రాంతులకు గురి అవుతున్నారు. కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా వ్యాప్తంగా మూడేళ్లలో 72 అత్యాచార కేసులు నమోదు కాగా, మరో 60 మైనర్ బాలికలపై అఘాయిత్యానికి పాల్పడ్డ ఫోక్సో కేసులు నమోదయ్యాయి. గతంలో నిందితుడు రెండుసార్లు మహిళలపై అత్యాచార యత్నానికి పాల్పడ్డట్టు నేరచరిత్ర ఉందని గ్రామస్తులు చెప్తున్నారు. మహిళల రక్షణ కోసం అనేక చట్టాలు ఉన్నప్పటికీ రోజురోజుకు మహిళలపై అఘాయిత్యాలు పెరిగిపోవడానికి కారణం ఎవరు అన్న ప్రశ్నకు సమాధానం లేదు.

- ప్రజానావ, ఆసిఫాబాద్ ప్రతినిధి

### నిందితునికి ఉరి శిక్ష వేయాలి



మైనర్ బాలికపై లైంగిక దాడికి పాల్పడ్డ నిందితుడిని ఉరిశిక్ష వెయ్యాలి. అప్పుడే ఇలాంటి సంఘటనలు పునర్వృతం కావు. ప్రభుత్వం వెంటనే ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేసి ఉరిశిక్ష అమలయ్యే విధంగా చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వం బాధితురాలకు అన్ని విధాలుగా ఆదుకోవాలి.

- ఇరుకుల మంగ , పద్మశాలి సంఘం మహిళ నాయకురాలు

### చట్టాలు పటిష్టంగా అమలు చేయాలి



మహిళ రక్షణ కోసం అనేక చట్టాలు ఉన్నాయి వాటిని పటిష్టంగా అమలు చేయాలి. చట్టాలు అమలు కాకపోతేనే సమాజంలో ఇలాంటి అఘాయిత్యాలు జరుగుతూనే ఉంటాయి. చట్టాలను పటిష్టంగా అమలు చేసి మహిళలకు భరోసా కల్పించాలి. మహిళల రక్షణ విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేయకూడదు. బాధితురాలిని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలి.

- దేవనూరి కవిత , గృహిణి



### వెంటనే ఎన్‌కౌంటర్ చేయాలి



మహిళలు, చిన్నారులపై లైంగిక దాడి చేసిన దుండగులను వెంటనే ఎన్‌కౌంటర్ చేయాలి. అప్పుడే అలాంటి నేరం చేయడానికి సమాజంలో భయం ఉంటుంది. అత్యాచారం చేసిన దుండగులను విచారణల పేరుతో సంవత్సరాల తరబడి సమయం వృథా చేసే బదులు బహిరంగంగా శిక్షించాలి. దేశంలో మహిళలకు రక్షణ లేకుండా పోతుంది. చట్టాలు ఉన్నప్పటికీ అమలు కావడం లేదు . మహిళలపై జరుగుతున్న అరాచకాలకు వ్యతిరేకంగా, మహిళ రక్షణకై ఉన్న చట్టాలు పటిష్టంగా అమలు చేయాలని పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తాం.

- సహేర బాను, రాష్ట్ర అధ్యక్షురాలు, మానవ హక్కుల పరిరక్షణ సమితి



ప్రజానావ
ప్రతి అక్షరం జనం కోసం..







# భగీరథ పైప్ లైన్ మరమ్మత్తు పూర్తి

**- జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి**

**ప్రజానావ, ఆసిఫాబాద్ టౌన్ :** జిల్లాలోని వాంకిడి మండలంలో గల సవాతి, దాబా గ్రామ పంచాయతీల మధ్య గల దెబ్బతిన్న మిషన్ భగీరథ పైప్ లైన్ మరమ్మత్తు పనులు పూర్తి చేయడం జరిగిందని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల జిల్లాలో కురిసిన భారీ వర్షాలతో వరద నీటి కారణంగా ఈ పైప్ లైన్ దెబ్బతిని సంబంధిత గ్రామాలకు త్రాగునీటికి ఇబ్బందులు తలెత్తగా ఆసిఫాబాద్ డివిజనల్ పంచాయతీ అధికారి, పంచాయతీరాజ్ ఈ. ఈ., మండల పంచాయతీ అధికారులతో కలిసి సమస్యను పరిశీలించడం జరిగిందని, గ్రామాలకు త్రాగునీటి సరఫరా పునరుద్ధరించేందుకు యుద్ధ ప్రాతిపదికన మరమ్మత్తు పనులు చేపట్టి పూర్తి చేయడం జరిగిందని తెలిపారు.

# రైతు హామీల సాధన దీక్షను విజయవంతం చేయండి

**సిర్పూర్ ఎమ్మెల్యే డా.పాల్వాయి హరీష్ బాబు**



**ప్రజానావ, కాగజ్ నగర్ టౌన్ :** రైతుల సమస్యలపై బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 30 న రైతుల హామీల సాధన దీక్షను జయప్రదం చేయాలని సిర్పూర్ టి ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు కోరారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ ఉదయం 11 గంటల నుండి మంగళవారం ఉదయం 11 గంటల వరకు 24 గంటల పాటు రైతు హామీల సాధన కోసం నిరసన దీక్షను చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ వేదికను రైతాంగం ఉపయోగించుకోవాలని, రైతు రుణమాఫీ విషయంలో ప్రభుత్వ వైఫల్యం, రైతు ఆత్మహత్యలు, రైతు భరోసా అమలుకు నోచుకోకపోవడం, పంట నష్టపరిహారం చెల్లించకపోవడం తదితర సమస్యలు లేవనెత్తి ప్రభుత్వం ముందు డిమాండ్లు పెడతామని తెలిపారు. రైతన్నలు, భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో హాజరు కావాలని పిలుపునిచ్చారు.

# పెంచికల్‌పేట్‌లో పశువుల వాహనాలు పట్టివేత

**ప్రజానావ, కాగజ్ నగర్:** కౌటాల పశువుల సంత , బెజ్జూర్ మండలంలోని మార్తిడి, సెలవు పల్లి గ్రామాల నుండి పశువులు తక్కువ ధరకు కొనుగోలు చేసి పెద్దపల్లికి నాలుగు వాహనాల్లో 36 పశువులను తరలిస్తుండగా ముందస్తు సమాచారం మేరకు నాలుగు వాహనాలను ఆదివారం ఎల్కపల్లి గ్రామ శివారులో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా వాహనాలను పట్టుకున్నట్లు పోలీసులు తెలిపారు. తరలిస్తున్న పశువులకు ఎలాంటి పత్రాలు లేకపోవడంతో పశువులు కొనుగోలు చేసిన వారిపై, డ్రైవర్లపై కేసు నమోదు చేసి, పశువులను కాగజ్నగర్ గోషాలలో అప్పజెప్పినట్లు పోలీసులు తెలిపారు.



# ఉరి శిక్ష వేయాలి

**మాజీ ఎంపీపీ మల్లికార్జున్ యాదవ్**

**ప్రజానావ, ఆసిఫాబాద్ రూరల్:** 8 తరగతి విద్యార్థినిపై అత్యాచారం చేసిన దుండగుగు బొమ్మన సాగర్ ను ఉరి శిక్ష వేయాలని మాజీ ఎంపీపీ మల్లికార్జున్ యాదవ్ డిమాండ్ చేశారు. ఆదివారం బాధితురాలిని ఇంటికి వెళ్లి పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు ధైర్యం ఇచ్చారు. ఇలాంటి ఘటనలు పునరుద్ధం కాకుండా ఉండాలంటే దుండగుడిని ఉరితీయాలని పేర్కొన్నారు. ఎంపీపీ వెంట సింగల్ విండో వైస్ చైర్మన్ ప్రలద్ , నాయకులు పెంటయ్య, గాజుల ప్రసాద్ ,సుబారావు, మురళి ,వినోద్ ,శ్రీనివాస్ ,లింగ మూర్తి, తదితరులు ఉన్నారు.

# నిందితుడిని కఠినంగా శిక్షించాలి

● ఎమ్మెల్యే కోవ లక్ష్మి ● బాధితురాలికి ఎమ్మెల్యే పరామర్శ



**ప్రజానావ, ఆసిఫాబాద్ రూరల్:** బురుగుడలో మైనర్ బాలికపై లైంగిక దాడికి పాల్పడ్డ నిందితుడిని కఠినంగా శిక్షించాలని ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవలక్ష్మి డిమాండ్ చేశారు. ఆదివారం బాధితురాలిని , కుటుంబ సభ్యులను ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి పరామర్శించారు. బాధితురాలికి ప్రభుత్వం కార్పొరేట్ లో విద్య నందించాలని, రూ 25 లక్షల ఎక్స్గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. నిందితుడిని కఠినంగా శిక్షించాలని , గ్రామాలలో బెల్ట్ షాపు విచ్చలవిడిగా కావడంతోనే ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని ఆమె అన్నారు. వెంటనే గ్రామాల్లో విచ్చలవిడిగా వెలసిన బెల్ట్ షాపులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. బాధిత మహిళా కుటుంబానికి అండగా ఉంటామని భరోసానిచ్చారు.



# పాత్రికేయుడిగా విరాహత్ అలీ పాత్ర అభినందనీయం

**విరాహత్ అలీకి మ.ర.సం సత్కారం**

**ప్రజానావ, సిద్దిపేట:** మంజీరా రచయితల సంఘం వ్యవస్థాపక సభ్యుల్లో ఒకరైన విరాహత్ అలీ, టీయుడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నికైనందున ఇవ్వాళ సిద్దిపేటలోని విపంచి ఆడిటోరియంలో జరిగిన మంజీరా రచయితల సంఘం (మ.ర.సం) 38వ వార్షికోత్సవ సభలో ఆయనను ఘనంగా సత్కరించి ఆత్మీయత పంచుకున్నారు. నిర్బంధాలను సైతం లెక్కజేయకుండా వర్కింగ్ జర్నలిస్టుల ఉద్యమంతో పాటు మంజీరా రచయితల సంఘం కార్యకలాపాలను మెతుకుసీమలో విస్తరింపజేసేందుకు ప్రజా పాత్రికేయుడిగా విరాహత్ అలీ పోషించిన పాత్ర అభినందనీయమని పలువురు కొనియాడారు. మంజీరా రచయితల సంఘం (మ.ర.సం) అధ్యక్షుడు కె.రంగాచారీ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆంధ్రజ్యోతి సంపాదకులు కె. శ్రీనివాస్, ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ కాసీం, మ.ర.సం వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ నందిని సిధారెడ్డి, వ్యవస్థాపక సభ్యులు, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, దేవిప్రసాద్, కె. అంజయ్య, తోట అశోక్, అలాజీపూర్ శ్రీనివాస్ లతో పాటు సిద్దిపేట జర్నలిస్టులు పాల్గొన్నారు.



# సీతారాం ఏచూరి మరణం దేశానికి తీరని లోటు

**కాగజ్ నగర్ లో సీతారాం ఏచూరి సంస్మరణ సభలో వక్తలు**



**ప్రజానావ, కాగజ్ నగర్ :** ఎస్ఎఫ్ఐ పూర్వ జాతీయ అధ్యక్షులు సీతారాం ఏచూరి మరణం దే శానికి తీరని లోటని, సీతారాం ఏచూరి సంస్మరణ సభ నిర్వహణ కమిటీ నాయకులు అన్నారు. ఆదివారం కాగజ్‌నగర్‌లోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో ఆయనకు నివాళు లర్పించారు. ఈ సంధర్భంగా వక్తలు మాట్లాడుతూ 1974లో ఎస్ ఎఫ్ ఐ లో చేరిన సీతారాం ఏచూరి జె ఎన్ యు లో చేరి యూనివర్శిటీ సమస్యలపై పోరాడారన్నారు . ఎమర్జన్సీ కాలంలో విద్యార్థి హక్కులపై పోరాడుతూనే నాటి ప్రధాని ఇందిరాగాంధీ ముందు ధైర్యంగా నిలబడి కొట్లాడారని గుర్తు చేశారు. విద్యార్థి సంఘంలో పనిచేస్తున్న సమయంలో అనేక ఉద్యమాలు, పోరాటాల గురించి అధ్యయనం చేస్తూనే ప్రపంచ దేశాలలో కమ్యూనిస్టు, కార్మిక ఉద్యమాలకు అండగా నిలిచారని అన్నారు. దేశంలో అణగారిన వర్గాలకు రాజ్యాంగం ఇచ్చిన హక్కులు, సామాజిక తరగతుల హక్కులకై అలుపెరగని ఉద్యమాలు చేశారని, పార్లమెంటులో హక్కుల కోసం , రాజ్యాంగ రక్షణ కోసం పోరాడారని కొనియాడారు. ప్రపంచంలోనే అత్యుత్తమ యూనివర్సిటీలలో అనేక అంశాలపై సీతారాం ఏచూరితో ఉపన్యాసాలు ఆయనను ఆహ్వానించి మరీ ఇప్పించేవారని, అందుకే దేశం ఒక గొప్ప మేధావిని కోల్పోయిందని అన్నారు. వారి మరణానికి తీవ్ర సంతాపం తెలియజేస్తూ, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు చాపిలె సాయిక్రిష్ణ, మేడి చరణ్‌దాస్, శాంతికుమారి, మధుకర్, కేశవ్, శ్యాంసుందర్, ఖమర్, రాజకమలాకర్ రెడ్డి , మహిపాల్, సుందిళ్ళ రమేష్ , విస్తారు, మోహన్, ముజాములుద్దిన్, ముంజం ఆనంద్‌కుమార్,జయదేవ్, ఓదేలు, నర్సయ్య, వేణు, నాగేశ్వరరావు, కోట శ్రీనివాస్, సుభాష్, రాంచందర్, పొన్న రమేష్, సంతోష్, సుధాకర్, సాయికుమార్, నితిష్, రక్షిత, తేజస్విని, టీనా, వేణు తదితరులు పాల్గొన్నారు.

# 2వ ఏఎన్ఎం లను రెగ్యులర్ చేయాలి

**ఏఐటీయూసి జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్**



**ప్రజానావ, ఆసిఫాబాద్:** ఎన్‌హెచ్‌ఎం స్కీంలో పని చేస్తున్న 2వ ఏఎన్ఎంలను ఎలాంటి షరతులు లేకుండా రెగ్యులర్ చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్ డిమాండ్‌చేశారు. ఆదివారం ఆసిఫాబాద్ పట్టణం లో జిల్లా 2వ ఏఎన్ఎం యూనియన్ (ఏఐటీయూసీ) జిల్లా అధ్యక్షులు దివాకర్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్ మాట్లాడుతూ సుమారుగా గత 20 సంవత్సరాల నుండి చాలీచాలని వేతనాలు తీసుకుంటూ ప్రజల ఆరోగ్యాలను కాపాడడంలో రెండవ ఏఎన్ఎంలు అత్యంత కీలకపాత్ర పోషిస్తున్నారని అన్నారు. ముఖ్యంగా కరోనా సమయంలో రెడ్ జోన్లలోకి వెళ్లి పని చేశారని గుర్తు చేశారు. కరోనా సమయంలో అనేక ఇబ్బందులకు గురయ్యారని అయినప్పటికీ కూడా ప్రభుత్వాలు వీళ్ళ సేవలను గుర్తించడం లేదని అన్నారు.గత సంవత్సర కాలం క్రితం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా రెండవ ఏఎన్ఎంలను రెగ్యులర్ చేయాలని డిమాండ్ తో సమ్మె చేశామని అప్పుడు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఎంపీలు సమ్మె శిబిరాల వద్దకు వచ్చి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రెగ్యులర్ చేస్తామని మాట ఇచ్చారని గుర్తు చేశారు. నేటికీ 9 నెలలు అవుతున్న ఒక్క ఏఎన్ఎం ని కూడా రెగ్యులర్ చేయలేదని అన్నారు. అలాగే వీరికి పెండింగ్లో ఉన్న పి.ఆర్.సి బకాయిలను వెంటనే చెల్లించాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని,హెల్త్ కార్డ్స్ ఇవ్వాలని,రిటైర్మెంట్ బెనిఫిట్స్ , 25 లక్షల హెల్త్ ఇన్సూరెన్స్, ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్ విధానంలో పనిచేసినపూర్తి కాలానికి వారికి గ్రాట్యుటీ చెల్లించాలని, రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి షరతులు లేకుండా రెగ్యులర్ చేయాలని లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలను చేస్తామని అన్నారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు ఆత్మకూరి చిరంజీవి, రెండవ ఏఎన్ఎం యూనియన్ జిల్లా అధ్యక్షురాలు సంతోషి, ప్రధాన కార్యదర్శి పుణ్యవతి, కోశాధికారి సునీత నాయకురాలు వసంత, గోదావరి, శైలజ, లక్ష్మి,లలిత, భాగ్, స్వరూప, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సంక్షేమం కోసం పని చేస్తాం



**ప్రజానావ, కూకట్‌పల్లి:** జర్నలిస్టుల సంక్షేమమమే ధ్యేయంగా టీయుడబ్ల్యూజే(ఐ జెయు) పని చేస్తుందని మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా అధ్యక్షులు గడ్డమీది బాలరాజు తెలిపారు. కూకట్‌పల్లి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఏఎస్ రాజు కమ్యూనిటీ హా ల్లో జరిగిన వర్కింగ్ జర్నలిస్టుల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో జర్నలిస్టుల విలువలు నానాటికి పడిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టులు స్వీయ నియంత్రణతో విధి నిర్వహణలో పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా జర్నలిస్టుల నుంచి ఇండ్ల పట్టాల కోసం దరఖాస్తులు స్వీకరించడం జరిగింది. కార్యక్రమంలో కూకట్‌పల్లి ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు కరీం, ప్రధాన కార్యదర్శి ఎడ్ల రంజిత్, జిల్లా నాయకులు నవీన్ రెడ్డి, తిరుపతి, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కమీషనర్ పర్యటన



**ప్రజానావ, కరీంనగర్ :** కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలోని 28,35,55 డివిజన్ లలో మున్సిపల్ కార్పోరేషన్ కమీషనర్ చాహాత్ బాజ్‌పాయ్ పర్యటించారు. మొదటగా 55 వ డివిజన్ మంకమ్మతోటలో స్థానిక కార్పోరేటర్ జితేందర్ తో కలిసి పర్యటించిన కమీషనర్ ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదుల సీసీ రోడ్డు, డ్రైనేజీ నిర్మాణ సమస్యను తనిఖీ చేసి పరిశీలించారు. సీసీ రోడ్డు, డ్రైనేజీ సమస్యను త్వరలోనే పరిష్కరిస్తామని స్థానిక ప్రజలకు హామీ ఇచ్చారు. మరో వైపు 28 వ డివిజన్ పరిదిలోని అశోక్ నగర్ లో స్థానిక కార్పోరేటర్ నాంపల్లి శ్రీనివాస్ తో కలిసి స్టాం వాటర్ డ్రైనేజీ సమస్యను తనిఖీ చేశారు. డ్రైనేజీ సమస్యను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. 35 వ డివిజన్ సప్తగిరి కాలనీలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు.

## రాజన్న సన్నిధిలో శృంగేరి పీఠం శిష్య బృందం



**ప్రజానావ, వేములవాడ:** ఉభయ తెలుగు రాష్ట్రాల శృంగేరి పీఠం సంచాలకులు పసర్లపాటి బంగారయ్య శర్మ ఆదివారం వేములవాడ రాజన్నను దర్శించుకు న్నారు. శిష్య బృందంతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. వీరికి స్వామి వారి కల్యాణ మండపంలో ఆలయ అర్చకులు వేదోక్త ఆశీర్వచనం చేసి, లడ్డు ప్రసాదం అందజేశారు. వీరి వెంట ప్రొటోకాల్ ఏఈఓ గజ్వేల్ రమేష్ బాబు, ఆలయ పర్యవేక్షకులు తిరుపతిరావు ఉన్నారు.

# పేదల ఇళ్లు కూల్చుతారా?

### దానం నాగేందర్‌సంచలనం





**ప్రజానావ, ఖైరతాబాద్:** హైడ్రా ప్రకంపనలు కొనసాగుతున్నాయి. ఆక్రమణల పైన హైడ్రా దూకుడుగా వ్యవహరిస్తోంది. మూసీ పరీవాహక ప్రాంతాల్లోని స్లమ్ ప్రాంతాల్లో ఉన్న నివాసాలను అధికారులు మార్క్ చేసారు. స్థానికులు దీని పైన నిరసన వ్యక్తం చేస్తున్నారు. రాజకీయంగానూ ఈ వ్యవహారం వివాదాస్పదంగా మారుతోంది. తాజాగా బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లో చేరిన దాని నాగేందర్ ఈ అంశం పైన సంచలన వ్యాఖ్యలు చేసారు.

**నిరసనలు**

హైడ్రా మూసీ పరీవాహక ప్రాంతంలోని ఆక్రమణల పైన ఫోకస్ చేసింది. ఇళ్లను గుర్తించి వాటికి మార్కింగ్ చేస్తున్నారు. దీని పైన స్థానికుల నుంచి నిరసనలు వ్యక్తం అవుతున్నాయి. వారిని ఉన్న ప్రదేశాల నుంచి తరలించటం పైన మండిపడుతున్నారు. మార్క్ చేసిన ఇళ్లల్లో ఉంటున్న వారికి డబుల్ బెడ్ రూమ్స్ ఇస్తామని ప్రభుత్వం చెబుతోంది. రెవిన్యూ అధికారులు వారితో చర్చలు చేస్తున్నారు. దశాబ్దాల కాలంగా ఉంటున్న తమ నివాసాలను కూల్చటం ఏంటని వారి నిలదీస్తున్నారు.

**సంచలన వ్యాఖ్యలు**

ఈ వ్యవహారం రాజకీయంగానూ రచ్చగా మారింది. హైడ్రా, మూసీ పరీవాహక ప్రాంతాల్లో ఇళ్లను ఖాళీ చేయించడంపై ఎమ్మెల్యే దానం నాగేందర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. పేదలు నివసించే బస్తీల జోలికి హైడ్రా వెళ్లకూడదని ముందే చెప్పానని వెల్లడించారు. జలవిహార్, ఐమాక్స్ లాంటివి చాలా ఉన్నాయని వ్యాఖ్యానించారు. పేదల ఇళ్లను కూల్చడం సరికాదని.. మూసీ నిర్వాసితులకు కౌన్సెలింగ్ ఇవ్వాల్సిందంటూ దానం చేసిన వ్యాఖ్యలు వైరల్ అవుతున్నాయి.

**ప్రత్యామ్నాయ ఏర్పాట్లు**

స్లమ్ ఏరియాల్లోని నివాసాలు ఖాళీ చేయించాలంటే ముందు వారికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయించాల్సి ఉ ంటుందని దానం అభిప్రాయ పడ్డారు. ఇళ్లకు రెడ్ మార్క్ వేయటం.. వారి నివాసాల గురించి సర్వే చేయించటం తొందరపాటు చర్యలుగా పేర్కొన్నారు. ఎప్పుడో డిసైడ్ చేసిన బఫర్, ఎఫ్‌టీఎల్ పరిధిలో.. ఇప్పుడు ఎలాంటి ఇబ్బందీ లేదన్నారు. కూల్చిన ఇళ్లకు అక్కడే నివాసం ఏర్పాటు చేస్తే మంచిదని పేర్కొన్నా ఎమ్మెల్యే దానం..ఈ అంశం పైన సీఎం రేవంత్ తో చర్చిస్తామని చెప్పారు.

## ఆరోగ్య భద్రతకార్డుకు నో!

**అడ్మిట్ చేసుకోవడానికి నిరాకరించిన సోమాజీగూడ యశోద హాస్పిటల్స్ సిబ్బంది..**

**ఎమర్జెన్సీ నుంచి తీసుకెళ్లండని సూచన.. పోలీస్ ఆఫీసర్ మృతి..**



**ప్రజానావ, ఖైరతాబాద్:** యూసఫ్‌గూడ 1వ బెటాలియన్లో పోలీసు అధికారి జనార్ధన్ శ్వాస సమస్యతో యశోద హాస్పిటల్స్ సోమాజీగూడకి తీసుకు వెళ్లారు. ఎమర్జెన్సీ డాక్టర్లు వెంటనే స్పందించి చికిత్స ప్రారంభించారు. 30 నిమిషాల తరువాత డాక్టర్లు మమ్మల్ని కౌన్సెలింగ్ రూమ్‌లోకి పిలిచి, పేషంట్ ని అడ్మిట్ చేసి ట్రీట్మెంట్ చేయాల్సిన అవసరం ఉందని, మీకు ఏమైనా ఇన్స్యూరెన్స్ ఉందా? అని అడిగారు. వెంటనే అతను ఏఆర్ఎస్సైగా పని చేస్తున్నారని, ఆరోగ్య భద్రత వర్తిస్తుందా? అడిగారు. దీంతో వెంటనే డాక్టర్ ఒక్క క్షణం కూడా ఆలోచించకుండా ఇక్కడ రూమ్స్ అందుబాటులో లేవని తేల్చి చెప్పారు. అయినా ఇప్పుడు పేషెంట్ స్టేబుల్‌గానే ఉన్నాడని మాట మార్చారు. మీరు వెంటనే ఎమర్జెన్సీ నుంచి తీసుకెళ్లండని సూచించారు. అక్కడి నుంచి మరో ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మరణించారు. హెల్త్ కార్డ్ ఉన్నా తమకు తగిన గుర్తింపులేకుండా పోయిందని పోలీస్ ఆఫీసర్ కుటుంబ సభ్యులు ఆవేదన చెందుతున్నారు. పోలీసు అరోగ్య భద్రతకార్డుపై చాలా ఆసుపత్రిలో సేవలు నిలిపివేశారు. నెలనెలా ఆరోగ్య భద్రత అమౌంట్ కట్ అవుతున్న మెజార్టీ ఆసుపత్రిలు సేవలు అందించడం లేదు.

## డిజిటల్ మీడియా జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి







**ప్రజానావ, హైదరాబాద్:** డిజిటల్ మీడియా జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ఈ సంఘం కృషి చేస్తుందని పలువురు సీనియర్ జర్నలిస్టులు తెలిపారు. ఈ సందర్భంగా ఆదివారం హైదరాబాద్‌లో సితార గ్రాండ్ హోటల్‌లో నిర్వహించిన తెలుగు డిజిటల్ మీడియా జర్నలిస్టుల ఆత్మీయ సమ్మేళనంలో వారు పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో డిజిటల్ మీడియాని పట్టించుకోకపోవడం విచారకరమని వారన్నారు. నాడు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ కు ఈ డిజిటల్ మీడియానే అండగా ఉందని గుర్తు చేశారు. నేడు రేవంత్ రెడ్డి సీఎం అయినాడు అంటే ఈ డిజిటల్ మీడియా పుణ్యమా అని వారు గుర్తు చేశారు. ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం డిజిటల్ మీడియా జర్నలిస్టులను ప్రత్యేకంగా గుర్తించి వారికి సంక్షేమ పథకాలలో అవకాశం కల్పించాలని వారు డిమాండ్ చేశారు. త్వరలో తెలుగు డిజిటల్ మీడియా జర్నలిస్టుల యూనియన్ ఆవిర్భావ సభ పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నామని వారు తెలిపారు. ఈ సమావేశంలో సీనియర్ జర్నలిస్టులు మురళీకృష్ణ, మహంకాళి తరుణ్, పసుపులేటి కరుణాకర్, నక్క రాజు, యాసిన్, శ్రీనివాస్, రఘుపతి, తన్నీరు నాగేశ్వరరావు, సకినాల రవీందర్, మహేష్, రమేష్, నాగరాజు , శివ , నరసింహారెడ్డి , రాజేష్, సుభాష్ తదితర జర్నలిస్టులు ఉన్నారు.

## జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్మన్‌గా వెలిచాల రాజేందర్‌రావు




**ప్రజానావ, కరీంనగర్ :** కరీంనగర్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అసోసియేషన్ చైర్మన్‌గా వెలిచాల రాజేందర్‌రావు ఎన్నికయ్యారు. కరీంనగర్లోని ప్రతిమ మల్టీప్లెక్స్ లో కరీంనగర్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ జనరల్ బాడీ, ఎలక్షన్ కమిటీ సమావేశం జరిగింది. ఇందులో కరీంనగర్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ ఎన్నికకు తెలంగాణ కబడ్డీ అసోసియేషన్ జాయింట్ సెక్రెటరీ, అబ్జర్వర్‌గా ఈ రామ్ చందర్, స్పోర్ట్స్ అథారిటీ అబ్జర్వర్ గా, యోగా కోచ్ ఈ కిష్టయ్య, ఒలంపిక్ అసోసియేషన్ నుంచి ఎన్ సిద్ధారెడ్డి, అబ్జర్వర్ గా, ఎలక్షన్ ఆఫీసర్ గా చొప్పదండి పీడీ ఏ కృష్ణ వ్యవహరించారు. ఇందులో ప్యాటరన్ గా పారమిత విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ప్రసాద్ రావు, అధ్యక్షుడిగా చెన్నాడీ అమిత్ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ గా సిహెచ్ సంపత్ రావు, వైస్ ప్రెసిడెంట్లుగా పీ అనుకర్, మల్లేష్ గౌడ్, ఎల్లా గౌడ్, సునీల్ రెడ్డి, సెక్రటరీగా బి మల్లేష్ గౌడ్ ఎన్నికయ్యారు. అదేవిధంగా ఆర్గనైజేషన్ సెక్రటరీగా సుధాకర్, టెక్నికల్ చైర్మన్ గా ఎన్ లక్ష్మీనారాయణ, రెఫరీ బోర్డు చైర్మన్ గా డీ వీరన్న, సంయుక్త కార్యదర్శిగా ఏ పద్మను ఎన్నుకున్నారు. ఈ కార్యవర్గాన్ని ఎలక్షన్ కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకుంది. జిల్లా కబడ్డీ అసోసియేషన్ కార్యవర్గం ఎన్నికపై క్రీడా సంఘాల ప్రతినిధులు, సీనియర్ క్రీడాకారులు, క్రీడాకారులు హర్షం వ్యక్తం చేశారు.


# దేవీ శరన్నవరాత్రోత్సవాలకు.. ముస్తాబైన మహాశక్తి దేవాలయం

**అక్టోబర్ 3 నుండి 12 వరకు వేడుకలు**

**భవనీ దీక్ష స్వాములతో కళ కళలాడుతున్న క్షేత్రం**

**9న పల్లకిసేవ, 10 సద్దుల బతుకమ్మ, 12న విజయ దశమి**

**రోజూ రాత్రి 9 నుండి దాండియా ఆటా-పాట**







ప్రజానావ, కరీంనగర్ : దసరా ఉత్సవాలకు ఆలయాలు ముస్తాబౌతున్నాయి. ప్రతీ యేటా లానే ఈ సంవత్సరం కరీంనగర్ లోని మహాలక్ష్మి ఆలయంలో శనన్నవరాత్రోత్సవలు అత్యంత ఘనంగా నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లు కొనసాగుతున్నాయి. ఇప్పటికే నగరంలోని చైతన్యపురి కాలనీ లోని మహాశక్తి ఆలయంతో పాటు ఆలయ పరిసరాలు, ముఖ్య కూడళ్లు విద్యుత్ కాంతులతో భక్తులను మై మరపిస్తున్నాయి. జగద్గురు శంకరాచార్య హంపి విరూపాక్ష విద్యారణ్య పీఠాధిపతులు, విద్యారణ్య భారతీ స్వాముల ఆశీస్సులతో అక్టోబర్ 3 నుండి ప్రారంభమై 12 తేదీ వరకు కొనసాగనున్నాయి. శ్రీ మహాశక్తి దేవాలయం భక్తులకు కనువిందు చేసేలా ఆలయ ప్రాంగణాన్ని వివిధ రకాల పూల అలంకరణలతో, విద్యుత్ దీపాలతో ముస్తాబు చేయిస్తున్నారు.



## కోరిన కోరికలు తీర్చే శ్రీ మహాశక్తి అమ్మవార్లు..

మహాశక్తి ఆలయంలో కొలువు దీరిన అమ్మవార్లు కోరిన కోర్కెలు తీర్చుతారని భక్తుల నమ్మకం. శ్రీ మహాదుర్గ, శ్రీ మహాలక్ష్మి, శ్రీ మహాసరస్వతి అమ్మవార్లు పూజిస్తే జ్ఞానం, ఐశ్వర్యం, సంతానం, కీర్తి ప్రతిష్టలు పెరుగుతాయని నమ్ముతారు. ఈ శరన్నవరాత్రోత్సవాల్లో శ్రీ మహాశక్తి దేవాలయ ప్రాంగణం అమ్మవార్ల నామస్మరణతో మార్మోగుతుంది. ముఖ్యంగా ప్రతి ఏటా అమ్మవారి భక్తులు స్వీకరించే "భవాని దీక్ష" లు ఇప్పటికే ప్రారంభం కాగా.. వేలాది మంది భక్తులు తమ శక్తి కొలది 108 రోజులు, 41 రోజులు, 21 రోజులు, 11 లేదా నవరాత్రి దీక్షను కొనసాగిస్తారు. దేవాలయ ప్రారంభం నుండి మొదలుకొని నేటి వరకు ఇక్కడ భవాని దీక్ష చేపట్టే భక్తులు గణనీయంగా పెరిగిపోయారు. స్త్రీ, పురుష బేధములు లేకుండా అందరూ ఆచరించే విశిష్ట భవానీ దీక్ష కోసం కరీంనగర్ జిల్లాతో పాటు, రాష్ట్రవ్యాప్తంగా, ఇతర రాష్ట్రాల నుండి శ్రీ మహాశక్తి దేవాలయానికి ప్రతి ఏటా పెద్ద సంఖ్యలో తరలివస్తున్నారు. అమ్మవారి మాలాధారణ కోసం, ఉత్సవాల కోసం తరలివచ్చె అశేష భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ నిర్వహకులు తగిన ఏర్పాట్లు చేస్తున్నారు.

## శరన్నవరాత్రి ఉత్సవాలలో..ఇవీ కార్యక్రమాలు

మహాశక్తి ఆలయంలో వచ్చే నెల 3 నుండి 12 వ తేదీ వరకు ప్రత్యేక పూజాది కార్యక్రమాలు జరుగనున్నాయి. అమ్మవార్లు రోజుకో రూపంలో భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు. అక్టోబర్ 3న గురువారం శ్రీ బాలాత్రిపుర సుందరి దేవి (శైలపుత్రి) అవతారంలో దర్శనమిస్తారు. ఉదయం 8 గం.లకు శ్రీ బాలా త్రిపుర సుందరీ దేవి పూజ, స్వస్తి పుణ్యాహవాచనం, గణపతి పూజ, మాతృకపూజ, నాంది, ఆంకురా రోపణము, అఖండ దీపారాధనము, సర్వతోబధ్ర మండలం, చతుషష్టి ఉపచారపూజ, మంత్రపుష్పము, తీర్థప్రసాద వినియోగం.. సాయంత్రం 6 గం.లకు శ్రీ మహాదుర్గా అమ్మవారికి ఫలపంచామృత అభిషేకం, వివిధ రకాల పుష్పములతో అమ్మవారికి పుష్పాభిషేకం చేస్తారు. 4న శుక్రవారం శ్రీ గాయత్రీ దేవి (బ్రహ్మచారిని) అవతారంలో అమ్మవారు దర్శనమిస్తామరు. ఉదయం 8 గం.లకు శ్రీ గాయత్రీ దేవి పూజ, అమ్మవారికి డ్రై ఫ్రూట్స్ తో అలంకరణ, సాయంత్రం 6 గం.లకు సామూహిక కుంకుమ పూజలు జరుగనున్నాయి. 5న శనివారం శ్రీ అన్నపూర్ణ దేవి (చంద్ర ఘంట) అవతారంలో భక్తులను ఆకట్టుకోనున్నారు. ఈ రోజున ఉదయం 8 గం.లకు శ్రీ అన్నపూర్ణాదేవి పూజ, అమ్మవారికి శాకాంబరీ అలంకరణ.. సాయంత్రం 6 గం.లకు 108 రకాల నైవేద్యాల సమర్పణ, కొడకండ్ల రాధాకృష్ణ శర్మచే భగవన్నామ సంకీర్తనం కనువిందు చేయనున్నారు. 6న ఆదివారం శ్రీ లలితా దేవి దేవి (కూష్మాండ ) అవతారంలో దర్శనమివ్వనున్నారు అమ్మవారు. ఈ రోజున ఉదయం 8 గం.లకు శ్రీ లలితా దేవి పూజ, గాజులతో అలంకరణ.. సాయంత్రం 6 గం.లకు లలిత సహస్రనామం, సౌందర్య లహరి, కనకధార స్తోత్ర పారాయణం నిర్వహించనున్నారు. 7న సోమవారం మహాచండీ దేవి (స్కంద మాత) అవతారంలో కనిపిస్తారు. ఈ రోజున ఉదయం 8 గంటలకు శ్రీ మహా చండీ దేవి పూజ, పండ్లతో అలంకరణ.. సాయంత్రం 6 గం.లకు లింగార్చన జరుగనుంది. 8న మంగళవారం శ్రీ మహాలక్ష్మి దేవి (కాత్యాయని) అవతారంలో దర్శనవి ఎవ్వగా.. ఉదయం 10 గంటలకు శ్రీ మహాలక్ష్మి దేవి పూజ, అమ్మవారికి నాణాలతో, తామర పూలతో అలంకరణ.. సాయంత్రం 6 గం.లకు విష్ణు సహస్రనామ పారాయణం చేయనున్నారు. 9న బుధవారం మూల నక్షత్రం - శ్రీ సరస్వతి దేవి (కాళరాత్రి) అవతారంలో దర్శనమిస్తారు. ఉ.8 గం.లకు శ్రీ సరస్వతి దేవి పూజ మరియు అమ్మవారికి పూలతో అలంకరణ. సాయంత్రం 6 గం.లకు విద్యార్థులచే సరస్వతీ పూజ, పల్లకి సేవ, రతన్ కుమార్ శిష్య బృందంచే శాస్త్రీయ ఆలయ నృత్యాలతో అలరించనున్నారు. 10వ తేదీ గురువారం దుర్గాష్టమి శ్రీ దుర్గాదేవి (మహాగౌరీ) అవతారంలో పూజలం దుకోనున్నారు అమ్మవార్లు. ఉదయం 8 గంటలకు శ్రీ మహా దుర్గ పూజ, అమ్మవారికి పసుపు కొమ్ములతో అలంకరణ... సాయంత్రం 6 గం.లకు అమ్మవారి సన్నిధిలో బతుకమ్మ పూజలు జరుగుతాయి. 11తేదీ శుక్రవారం మహార్నవమి - శ్రీ మహిషాసు రమర్ధిని దేవి (సిద్ధి రాత్రి) అవతారంలో పూజలందు కోనున్నారు. ఉదయం 8 గం.లకు శ్రీ మహిషాసుర మర్ధిని దేవి పూజ, అమ్మవారికి పసుపు కుంకుమతో అలంకరణ, రుద్ర సహిత చండీ హెూమం.. సాయంత్రం 7 గంటలకు మహిషాసుర సంహారం జరుగనుంది. 12 వ తేదీ శనివారం శ్రీ రాజరాజేశ్వరి దేవి పూజ (విజయదశమి), ఉదయం 8 శ్రీ రాజరాజే శ్వరి పూజ, శమీ పూజ.. ఉదయం 9 గంటల నుండి వాహన పూజలు జరగనున్నాయి. అలాగే ప్రతిరోజు రాత్రి 9 గం.ల నుండి అమ్మవారి సన్నిధిలో దాండియా కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ నవరాత్రి ఉత్సవాల్లో, పూజా కార్యక్రమాల్లో పాల్గొని జగదాంబ మూర్తుల కరుణాకటాక్షాలకు పాత్రులు కాగలరని ఆలయ నిర్వాహకులు కోరారు.



ప్రజానావ
ప్రతి అక్షరం జనం కోసం..
సోమవారం
30 సెప్టెంబర్ 2024





# ₹1.05 కోట్లు ఐపీఎల్ మ్యాచ్‌లన్నీ ఆడితే

## ఆటగాళ్లకు బీసీసీఐ బంపర్ ఆఫర్..

ఐపీఎల్ ఆటగాళ్లకు బీసీసీఐ సెక్రటరీ జైషా బంపర్ ఆఫర్ ప్రకటించారు. 2025 ఐపీఎల్ సీజన్ నుంచి ఐపీఎల్ ఆటగాళ్లకు ఒక్కో ఐపీఎల్ మ్యాచ్‌కు గానూ రూ.7.5 లక్షల మ్యా ఫీజు చెల్లించనున్నట్లు తన 'ఎక్స్' ఖాతాలో ఆయన పోస్ట్ చేశారు. అంటే.. ఐపీఎల్‌లో అన్ని మ్యాచ్‌లు ఆడిన ఆటగాడికి కాంట్రాక్ట్ అమౌంట్ కాకుండా అదనంగా రూ.1.05 కోట్లు పొందే అవకాశం దక్కుతుంది. ఐపీఎల్ వేలంలో పాల్గొనే ఫ్రాంచైజీలు మ్యాచ్ ఫీజుగా చెల్లించడం కోసం రూ.12.60 కోట్లు కేటాయించనున్నట్లు జైషా తెలిపారు. ఐపీఎల్ ఆటగాళ్లకు ఇదొక సువర్ణావకాశం అని జైషా 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. ఐపీఎల్ ఆటగాళ్లలో సుస్థిరత సాధించేందుకు, అద్భుతమైన ఆటతీరుతో ఆటగాళ్లు అదరగొట్టేందుకు ఈ మ్యాచ్ ఫీజు చెల్లించాలని డిసైడ్ అయినట్లు జైషా తెలిపారు. 'క్యాష్ రిచ్ లీగ్'గా ఇప్పటికే పేరొందిన ఇండియన్ ప్రీమియర్ లీగ్.. జైషా చేసిన ఈ ప్రకటనతో ఒక సరికొత్త అధ్యాయానికి తెరలేపినట్లయింది. ఐపీఎల్‌పై ఆటగాళ్లలో మరింత ఆసక్తి పెంచేందుకు కొత్తకొత్త స్కీంలతో బీసీసీఐ బంపర్ ఆఫర్లు ఇస్తున్న సంగతి తెలిసిందే. కొత్తగా ప్రకటించిన ఈ మ్యాచ్ ఫీజు వల్ల.. ఐపీఎల్ సీజన్ మధ్యలోనే వైదొలగిపోతున్న ఆటగాళ్లు పునరాలోచించే అవకాశం ఉంది. ఐపీఎల్‌లో కొనుక్కుంటున్న విదేశీ క్రికెటర్లు తమ దేశం తరఫున అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడేందుకు ఐపీఎల్‌ను వదిలేసి అర్థాంతరంగా వెళ్లిపోతున్న సంగతి తెలిసిందే. స్వదేశీ యువ ఆటగాళ్లకు కూడా తక్కువ ధరకే ఐపీఎల్ సీజన్ ఆడాల్సి వస్తుందనే మనోవేదన కూడా ఈ మ్యాచ్ ఫీజు కారణంగా దూరం అయ్యే ఛాన్స్ ఉంది. ఉదాహరణకు.. రూ.20 లక్షల బేస్ ప్రైజ్‌కు ఒక యువ ఆటగాడిని ఫ్రాంచైజీ దక్కించుకుందనుకుందాం. ఆ ప్లేయర్ అన్ని ఐపీఎల్ మ్యాచ్‌లు ఆడితే కోటి రూపాయలకు పైగా మ్యాచ్ ఫీజు రూపంలో పొందే అవకాశం ఉంది.

## ఐపీఎల్ గవర్నింగ్ కౌన్సిల్ మీటింగ్‌లో తీసుకున్న నిర్ణయాలు ఇవే..

ఐపీఎల్ మెగా వేలానికి ముందు ఐపీఎల్ గవర్నింగ్ కౌన్సిల్ కీలక నిర్ణయాలు తీసుకుంది. బెంగళూరులో శనివారం జరిగిన గవర్నింగ్ కౌన్సిల్ సమావేశంలో 2025-27 సర్కిల్‌కు సంబంధించి నిబంధనలు ఖరారయ్యాయి. ప్రస్తుత జట్టు నుంచి ఫ్రాంచైజీలు నేరుగా గరిష్టంగా ఐదుగురు ప్లేయర్లను రిటైన్ చేసుకునే వీలు కల్పించారు. ఇప్పటివరకు గరిష్టంగా నలుగురిని మాత్రమే అంటిపెట్టుకునే అవకాశం ఉండేది. రైట్ టు మ్యాచ్(ఆర్‌టీఎం) నిబంధనను తిరిగి తీసుకొచ్చారు. ఆర్‌టీఎం ద్వారా ఒకరిని తిరిగి పొందొచ్చు. రిటెన్షన్, ఆర్‌టీఎంను ఉపయోగించి ఆరుగురి ఆటగాళ్లను తమ జట్టుతోనే ఉంచుకోవచ్చు. మొత్తం ఆరుగురి ప్లేయర్లలో కచ్చితంగా ఒకరు అన్‌క్యాప్డ్ ప్లేయర్ ఉండాలి. గరిష్టంగా ఇద్దరిని తీసుకోవచ్చు. మిగతా ఐదుగురిని భారత, విదేశీ ఆటగాళ్లలో ఎవరినైనా అంటిపెట్టుకోవచ్చు. రిటైన్షన్ నిబంధనల్లో ఓవర్సీస్ ప్లేయర్లపై ఎలాంటి పరిమితి విధించలేదు. మరోవైపు, ఇంపాక్ట్ ప్లేయర్ రూల్‌ను కొనసాగించాలని నిర్ణయించారు. మెగా వేలంలో ఫ్రాంచైజీల పర్సు వాల్యూను రూ. 120 కోట్లకు పెంచారు. 2022 మెగా ఆక్షన్‌లో పర్సు వాల్యూ రూ. 90 కోట్లుగా ఉండేది. దాదాపు 34 శాతం పెంచారు. అలాగే, రిటెన్షన్ స్లాబ్‌లను కూడా ఖరారు చేశారు. ఐదుగురి ప్లేయర్లను రిటైన్ చేసుకోవడానికి రూ.75కోట్లు వెచ్చించాలి. మొదటి మూడు స్లాబ్‌లు రూ.18కోట్లు, 14కోట్లు, రూ.11 కోట్లుగా నిర్ణయించగా.. మిగతా రెండు స్లాబ్‌ల కోసం రూ. 18 కోట్లు, రూ.14కోట్లు వెచ్చించాలి. అన్‌క్యాప్డ్ రూల్‌ను తిరిగి తీసుకొచ్చారు. రిటైర్మెంట్ ప్రకటించినా లేదా గత ఐదేళ్లలో ఒక్క అంతర్జాతీయ మ్యాచ్ ఆడని, ఐదేళ్లుగా బీసీసీఐ సెంట్రల్ కాంట్రాక్ట్ పొందని ప్లేయర్లను అన్‌క్యాప్డ్ ప్లేయర్‌గా పరిగణించనున్నారు. ఇది కేవలం భారత ఆటగాళ్లకు మాత్రమే వర్తించనుంది. అన్‌క్యాప్డ్ ప్లేయర్‌ను రిటైన్ చేసుకోవాలంటే రూ.4కోట్లు చెల్లించాల్సి ఉంటుంది. ఈ రూల్ 2008-21 వరకు అమల్లో ఉంది. ఐపీఎల్‌లో ప్లేయర్లకు మ్యాచ్ ఫీజులు ఇవ్వాలని బీసీసీఐ




చారిత్రాత్మక నిర్ణయం తీసుకుంది. వచ్చే సీజన్ నుంచి ప్రతి ఆటగాడికి మ్యాచ్ ఫీజు కింద రూ. 7.50 లక్షలు ఇవ్వనుంది. ఇంపాక్ట్ ప్లేయర్‌కు కూడా మ్యాచ్ ఫీజు అందనుంది. అన్ని లీగ్ మ్యాచ్‌లు ఆడిన ఆటగాడు మ్యాచ్ ఫీజుల ద్వారా రూ.1.05 కోట్లు పొందొచ్చు. కాంట్రాక్ట్ మొత్తానికి ఇది అదనం. మ్యాచ్ ఫీజుల కోసం ప్రతి ఫ్రాంచైజీ రూ. 12.60 కోట్లు కేటాయించనుంది. మెగా వేలంలో విదేశీ ఆటగాళ్లు కచ్చితంగా రిజిస్టర్ చేసుకోవాలి. లేదంటే వారిని తర్వాతి ఏడాది వేలంలోకి అనుమతించరు. అలాగే, వేలంలో రిజిస్టర్ చేసుకున్న ఆటగాళ్లు లేదా వేలంలో ఎంపికైన ప్లేయర్లు సీజన్ ప్రారంభానికి ముందు అందుబాటులో ఉండకపోతే వారిపై రెండు సీజన్లు ఆడకుండా, వేలంలో పాల్గొనకుండా నిషేధం విధిస్తారు.

### భారత్ - బంగ్లాదేశ్ రెండో టెస్టు

## మూడో రోజు ఆట రద్దు



భారత్ - బంగ్లాదేశ్ రెండో టెస్టు మూడో రోజు ఆట కూడా రద్దైంది. రెండోరోజు మాదిరిగానే మూడో రోజు కూడా ఒక్క బంతి పడకుండానే ఆటను రద్దు చేస్తున్నట్లు అంపైర్లు ప్రకటించారు. ఇవాళ వర్షం లేకపోయినా.. మైదానం చిత్తడిగా ఉండటంతో ఆట నిర్వహణకు సాధ్యపడలేదు. మైదానాన్ని పలుమార్లు పరిశీలించిన అంపైర్లు చివరకు మధ్యాహ్నం 2గంటలకు మరోసారి పరిశీలించి ఆటను రద్దు చేశారు. ఈ మ్యాచ్ లో తొలి రోజు కేవలం 35 ఓవర్ల ఆట మాత్రమే సాధ్యమైన సంగతి తెలిసిందే. ప్రస్తుతం బంగ్లాదేశ్ తన తొలి ఇన్నింగ్స్‌లో 107/3 స్కోరుతో కొనసాగుతోంది. ఒకవేళ ఈ మ్యాచ్ డ్రాగా ముగిసినట్లయితే ఈ సిరీస్‌ను టీమ్‌ఇండియా 1-0తో కైవసం చేసుకుంటుంది. కానీ, ఈ మ్యాచ్ రద్దైనా, డ్రాగా ముగిసినా భారత్‌కు 2025 వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్ అవకాశాలు కాస్త సంక్లిష్టంగా మారనున్నాయి.




## బంగ్లాదేశ్‌తో టీ20 సిరీస్‌కు భారత జట్టు

బంగ్లాదేశ్ టూర్ ఆఫ్ ఇండియా లో భాగంగా ఇరు దేశాల మధ్య రెండో టెస్ట్ మ్యాచ్ జరుగుతుంది. కాగా దీని అనంతరం మరో టెస్ట్ ఉండగా.. ఆ తర్వాత భారత్, బంగ్లా జట్ల మధ్య టీ20 సిరీస్ ప్రారంభం కానుంది. ఈ క్రమంలో బీసీసీఐ భారత టీ20 జట్టును ప్రకటించింది. కాగా ఈ జట్టులో హర్దిక్ పాండ్యా మినహా పూర్తిగా యువ ప్లేయర్లకు అవకాశం దక్కింది. ముఖ్యంగా 2024 ఐపీఎల్ లో సత్తా చాటిన యువ ప్లేయర్లకు అవకాశం దక్కగా.. సూర్యకుమార్ యాదవ్ కు మరోసారి కెప్టెన్సీ భాద్యతలను అప్పగించారు. మొత్తం 15 మంది ప్లేయర్లతో బీసీసీఐ టీ20 జట్టును ప్రకటించింది. ఇందులో బ్యాటర్లుగా అభిషేక్ శర్మ, సంజూ శాంసన్, హర్దిక్ పాండ్యా, సూర్యకుమార్ యాదవ్ రియాన్ పరాగ్ లకు చోటు దక్కగా.. ఆల్ రౌండర్ కోటాలో తెలుగు తేజం నితీష్ కుమార్ రెడ్డి, శివమ్ దుబే, వాషింగ్టన్ సుందర్ లకు అవకాశం కల్పించారు. అలాగే స్పిన్నర్ల కోటాలో రవి బిష్నోయ్, వరుణ్ చక్రవర్తి ఉన్నారు. అలాగే ఫాస్ట్ బౌలర్లుగా జితేష్ శర్మ, అర్షదీప్ సింగ్, హర్షిత్ రాణా, మయాంక్ యాదవ్ చోటు దక్కించుకున్నారు.



## వరల్డ్ టెస్ట్ ఛాంపియన్ షిప్..

### భారత్, ఆసీస్‌ను వణికిస్తున్న శ్రీలంక


వరల్డ్ టెస్ట్ ఛాంపియన్ షిప్ ఫైనల్ మ్యాచ్ కు మరో 8 నెలల సమయం మాత్రమే ఉంది. మరోసారి డబ్ల్యూటీసీ ఫైనల్ భారత్, ఆసీస్ ఆడడం ఖాయమన్న దశలో శ్రీలంక ఈ రేస్ లోకి దూసుకొస్తోంది. లంక తమ సొంతగడ్డపై న్యూజిలాండ్ పై 2-0 తేడాతో ఘన విజయం సాధించి పాయింట్స్ టేబుల్ లో మూడో స్థానంలో నిలిచింది. తొలి టెస్ట్ గెలిచి మూడో స్థానంలో నిలిచిన లంక తమ విజయాల శాతాన్ని 55. 56 శాతానికి పెంచుకుంది. బంగ్లాదేశ్‌తో తొలి టెస్టులో ఘన విజయం సాధించిన టీమిండియా వరల్డ్ టెస్టు చాంపియన్‌షిప్ (డబ్ల్యూటీసీ) పాయింట్ల పట్టికలో తన అగ్రస్థానాన్ని మరింత బలోపేతం చేసుకుంది. చెన్నై టెస్టులో విక్టరీ తర్వాత డబ్ల్యూటీసీ పట్టికలో అగ్రస్థానంలో ఉన్న ఇండియా తన పర్సెంటేజ్ పాయింట్లను (పీటీసీ) 71.67 శాతానికి పెంచుకుంది. రెండో స్థానంలో ఉన్న ఆస్ట్రేలియా (62.50 ) కంటే స్పష్టమైన ఆధిక్యంలో ఉంది. ప్రస్తుతం కాన్పూర్ టెస్ట్ డ్రా అయ్యే అవకాశం ఉండడంతో గెలుపు శాతం తగ్గే అవకాశం కనిపిస్తుంది. మరోవైపు శ్రీలంక పాయింట్స్ టేబుల్ లో ఆస్ట్రేలియాకి దగ్గరలో ఉంది. దీంతో తొలి రెండు స్థానాల్లో ఎవరు నిలుస్తారనే విషయంలో ఆసక్తి నెలకొంది. ఆస్ట్రేలియాలో జరగనున్న బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ కీలకం కానుంది. న్యూజిలాండ్ (37.50) ఏకంగా ఏడో స్థానానికి పడిపోయింది. పాకిస్తాన్‌పై రెండు టెస్టుల సిరీస్‌ను క్లీన్‌స్వీప్ చేసిన తర్వాత నాలుగో స్థానానికి చేరుకున్న బంగ్లాదేశ్ (39.29 శాతం) ప్రస్తుతం ఐదో స్థానంలో నిలిచింది. ఇంగ్లండ్ (42.19) నాలుగో స్థానంలో ఉంది.


ప్రజానావ
ప్రతి అక్షరం జనం కోసం..



# పల్లెటూరి అమ్మాయిలా జాన్వీ..

యంగ్ టైగర్ ఎన్టీఆర్, డైరెక్టర్ కొరటాల శివ కాంబోలో రూపొందించిన దేవర. జనతా గ్యారేజ్ తర్వాత ఇద్దరి కాంబోలో వచ్చిన ఈ సూపర్ హిట్ అయ్యింది. ఇందులో బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ కథానాయికగా నటించింది. తెలుగులో జాన్వీకి దేవర ఫస్ట్ మూవీ. తొలి కే సూపర్ హిట్ అందుకున్న ఈ ముద్దుగుమ్మ.. అందం, అభినయంతో ప్రశంసలు అందుకుంటుంది. యంగ్ టైగర్ ఎన్టీఆర్, డైరెక్టర్ కొరటాల శివ కాంబోలో రూపొందించిన దేవర. జనతా గ్యారేజ్ తర్వాత ఇద్దరి కాంబోలో వచ్చిన ఈ సూపర్ హిట్ అయ్యింది. ఇందులో బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ కథానాయికగా నటించింది. తెలుగులో జాన్వీకి దేవర ఫస్ట్ మూవీ. తొలి కే సూపర్ హిట్ అందుకున్న ఈ ముద్దుగుమ్మ.. అందం, అభినయంతో ప్రశంసలు అందుకుంటుంది. ముఖ్యంగా ఈ లో జాన్వీ తన నటనతో తెలుగు ప్రేక్షకులను కట్టిపడేసింది. తాజాగా దేవర సెట్స్ లో తీసిన ఫోటో స్టిల్స్ ఇన్ స్టాలో షేర్ చేసింది. ఆ ఫోటోలలో జాన్వీ అచ్చమైన పల్లెటూరి అమ్మాయిల ఎంతో అందంగా కనిపిస్తుంది. ప్రస్తుతం నెట్టింట ట్రెండ్ అవుతున్న జాన్వీ స్టిల్స్ చూసి ఫిదా అవుతున్నారు ఫ్యాన్స్. దేవర చిత్రంలో శ్రీకాంత్ కూతురు తంగం పాత్రలో కనిపించింది జాన్వీ. మొదటి తోనే మెప్పించిన జాన్వీకి.. ఇకపై తెలుగులో అవకాశాలు రానున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఈ అమ్మడు మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ సరసన నటిస్తున్న సంగతి తెలిసిందే.





# కమ్ బ్యాక్‌కు సమంత ఏర్పాట్లు

గ్యాప్ తీసుకోవడం గొప్ప కాదు.. తీసుకున్నాక అదే స్థాయిలో కమ్ బ్యాక్ ఇవ్వడం గొప్ప. సమంత దీనికోసమే ప్రయత్నిస్తున్నారిప్పుడు. కానీ ఈమె ప్లానింగ్ ఏంటనేది అర్థం కావట్లేదు. అనారోగ్యంగా ఉన్నారా అంటే అదేం లేదు.. పైగా సోషల్ మీడియాలోనూ యాక్టివ్ అయ్యారు.. ఫోటోషూట్స్ కూడా చేస్తున్నారు. కానీ చిన్న గ్యాప్ అయితే మెయింటేన్ చేస్తున్నారు. ఇంతకీ స్యామ్ ప్లాన్ ఏంటి..? ఖుషీ తర్వాత మళ్లీ స్క్రీన్ మీద కనిపించలేదు సమంత. ఆ మధ్య సొంత నిర్మాణంలో మా ఇంటి బంగారం అనే అనౌన్స్ చేసినా.. కొత్త అప్‌డేట్ ఏం రాలేదు. ఈ మధ్యే మమ్ముట్టితో ఓ సైన్ చేసారని వినిపించినా.. దానిపైనా క్లారిటీ లేదు. అయితే ఒక్కటి మాత్రం నిజం.. ఏం చేసినా ఇకపై గ్యాప్ అయితే తీసుకోకూడదని ఫిక్సైపోయారు స్యామ్. కొన్ని రోజులుగా కేవలం యాడ్స్ మాత్రమే చేస్తున్నారు సమంత. అది కూడా సౌత్ కాదు.. బాలీవుడ్ నటులతోనే కమర్షియల్స్‌లో నటిస్తున్నారు. మరోవైపు ల కంటే ఎక్కువగా వెబ్ సిరీస్‌లకు సైన్ చేస్తున్నారు సమంత. రాజ్ డికే దర్శకత్వంలోనే సిటాడెల్ పూర్తైన తర్వాత.. రక్త్ బ్రహ్మాండ్‌కు ఓకే చెప్పారీమే. ఇది ఫాంటసీ యాక్షన్ వెబ్ సిరీస్. రక్త్ బ్రహ్మాండ్‌తో పాటు మరో రెండు వెబ్ సిరీస్‌లు స్యామ్ ఒప్పుకున్నారని తెలుస్తుంది. మ్యాటర్ ఏదైనా.. గ్యాప్ తీసుకోకూడదనేది స్యామ్ ప్లాన్. అందుకే వరసగా కథలు వింటున్నారు.

# 50 సెకన్ల యాడ్ కోసం రూ.5 కోట్లు రెమ్యునరేషన్ తీసుకున్న హీరోయిన్

తెలుగు, తమిళ్, హిందీ తదితర భాషల్లో హీరోయిన్ గా నటించి ఆడియన్స్ ని ఎంతగానో అలరించిన ప్రముఖ నటి నయనతార గురించి పరిచయం చెయ్యాల్సిన అవసరం లేదు.

నయనతార ఈమధ్య సోలో లీడ్ పాత్రలు చేస్తూ లేడీ ఓరియెంటెడ్ చిత్రాల్లో కూడా నటిస్తోంది. అయితే పెళ్లయిన తర్వాత కూడా నయనతార వరుస సినిమాల్లో నటిస్తూ దూసుకుపోతోంది. ఈ క్రమంలో నయనతార సినిమా బడ్జెట్ ని బట్టి దాదాపుగా 10 నుంచి 15 కోట్ల రూపాయలు పారితోషకం అందుకుంటోంది. ఐతే ఇటీవలే నయనతార కి ప్రముఖ డీటిహెచ్ సంస్థ అయిన టాటా స్కై ని ప్రమోట్ చేసే ప్రకటనలో నటించే ఆఫర్ వచ్చింది. దీంతో నయనతార 50 సెకన్ల ప్రకటనలో నటించింది. అయితే ఈ 50 సెకెన్ల టాటా స్కై ప్రకటన కోసం దాదాపుగా రూ.5 కోట్లు రెమ్యునరేషన్ తీసుకున్నట్లు సమాచారం. దీంతో హైయెస్ట్ రెమ్యునరేషన్ అందుకున్న హీరోయిన్ గా నయనతార రికార్డ్ క్రియేట్ చేసింది. ఈ విషయం ఇలా ఉండగా నటి నయనతార ఆ మధ్య బాలీవుడ్ లో ప్రముఖ డైరెక్టర్ అట్లీ కుమార్ మరియు బాలీవుడ్ బాద్ షా షారుఖ్ ఖాన్ కాంబినేషన్ లో తెరకెక్కిన జవాన్ చిత్రంలో హీరోయిన్ గా నటించింది. ఈ చిత్రం బ్లాక్ బస్టర్ హిట్ అయ్యింది. కాగా ప్రస్తుతం హిందీ, తమిళ్, తెలుగు తదితర భాషలలో దాదాపుగా 5కి పైగా చిత్రాల్లో హీరోయిన్ గా నటిస్తోంది.



Printed, Published and Owned by **Adula Thirupathi,** Printed at Ramani Web Offset Printers, H.No 8-82/11/1, Auto Nagar, Bommakal Road, Village, mdl & Dist : Karimnagar 505001,Telangana State, Published from 2-5-23, Mudhiraj street,Vemulawada Town, mandal, Siricilla Dist, (Karimnagar Dist) 505302,Telangana State. **Editor: Adula Thirupathi.** Email: prajanaava@gmail.com. Phone No: 99484 33277. RNI NO : **TELTEL/2023/87657**